# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 14 సంచిక: 23 | వరంగల్, 24-6-2025, బుధవారం | పేజీలు: 8 | వెల: 1.00


## మీసేవ కేంద్రాల్లో డిజిటల్ విధానం.!

మల్హార్ రావు మీసేవ కేంద్రాల్లో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇచ్చే కాగితపు రశీదులకు కాలం చెల్లింది. పేపర్ లెస్ పాలనలో భాగంగా మీసేవ కేంద్రాల్లో ఈ నెల 19 నుంచి డిజిటల్ రశీదుల విధానం అమల్లోకి వచ్చింది.




# హైదరాబాద్ మెట్రో స్వాధీనం, విస్తరణకు గ్రీన్ సిగ్నల్..

హైదరాబాద్, జూన్ 23హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి . కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి.

ఈరోజు (మంగళవారం) ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు.

మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను 'హదీ×జూరా' కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

ఫేజ్-1 వాల్యూయేషన్: ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ (వాల్యూయేషన్) రుణ సేకరణపై SBICAPS రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది.

ఫేజ్-2 నివేదిక: ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది.

ప్రభుత్వాల నిర్ణయం: ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి.

ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'సమన్వయ కమిటీ'

కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది.



# మల్లారెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు.. 8 ప్లాట్లు, 10 ఎకరాల భూమి గుర్తింపు

హైదరాబాద్: నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. అక్రమాలకు పాల్పడి ఆస్తులు సంపాదించినట్లు మల్లారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని మచ్చబొల్లారం, నిజామాబాద్‌లోని ప్రగతినగర్‌లోని మల్లారెడ్డి నివాసాలతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

ఏసీబీ తనిఖీల్లో మల్లారెడ్డికి చెందిన పలు ఆస్తులను గుర్తించారు. 4 ఇళ్లు, ఒక వాణిజ్య భవనం, 8 ఖాళీ ప్లాట్లు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. ఆయన వద్ద సుమారు రూ.3.31లక్షల నగదు, రూ.50లక్షల బ్యాంకు నిల్వలు, మల్లారెడ్డి భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై 3 బ్యాంకు లాకర్లు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా వీటిని త్వరలో తెరవనున్నారు. సోదాల్లో గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.3కోట్లుగా అంచనా వేశారు. మార్కెట్ విలువ ప్రకారం అనేక రెట్లు అధికంగా ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. మల్లారెడ్డిని బుధవారం కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.




# హైదరాబాద్ భారీ చోరీ.. రూ.17 లక్షలతో ఏటీఎం క్యాష్ వ్యాన్ డ్రైవర్ పరార్!

హైదరాబాద్, జూన్ 23: నగరంలోని పాతబస్తీలో మంగళవారం భారీ చోరీ కలకలం రేపింది. ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్ డ్రైవర్.. రూ.17 లక్షల నగదును అపహరించి పరారయ్యాడు. పక్కా ప్రణాళికతోనే ఈ దొంగతనం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నగదును దొంగిలించిన అనంతరం సదరు డ్రైవర్, ముందుగానే అక్కడ సిద్ధంగా ఏర్పాటు చేసుకున్న బైక్‌పై ఎక్కి క్షణాల్లో మాయమయ్యాడు.

పగటిపూట రద్దీగా ఉండే పాతబస్తీ ప్రాంతంలో ఈ తరహా భారీ చోరీ జరగడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

ఈ చోరీకి పాల్పడిన నిందితుడిని పట్టుకునేందుకు చార్మినార్ పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి, వాటి ఆధారంగా నిందితుడి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డ్రైవర్ కదలికలు, బైక్ వెళ్లిన దారి, ఘటనకు ముందు, తర్వాత అతడి ఫోన్స్ కాల్స్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ భారీ స్కామ్‌లో డ్రైవర్‌కు బయటి వ్యక్తులు ఎవరైనా సహకరించారా అనే కోణంలో కూడా పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోండి.. కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు తుమ్మల విజ్ఞప్తి



న్యూఢిల్లీ, జూన్ 23: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు.అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు.

ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు.

తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.



# ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక శక్తి.. 10 ఏళ్లలో ఏడుగురు ప్రధానులు

ఒకప్పుడు ప్రపంచాన్ని పాలించిన దేశం. పారిశ్రామిక విప్లవానికి పుట్టినిల్లు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కేంద్ర బిందువు. అలాంటి బ్రిటన్ (యూకే) నేడు తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా పేరున్న యునైటెడ్ కింగ్‌డమ్ ప్రస్తుతం వృద్ధి మందగమనం, అధిక రుణభారం, జీవన వ్యయాల పెరుగుదల, ఆరోగ్య వ్యవస్థ ఒత్తిడి, వలసల సమస్యలు, ఉత్పాదకత తగ్గుదల వంటి అనేక సవాళ్లతో పోరాడుతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని కలిగి ఉన్న దేశం ఈ పరిస్థితికి ఎలా చేరుకుంది? ఈ ప్రశ్నకు సమాధానం గత కొన్ని దశాబ్దాల విధాన నిర్ణయాలు, రాజకీయ పరిణామాలు, ప్రపంచీకరణ ప్రభావాలు ఇంకా నిర్మాణాత్మక బలహీనతల్లో దాగి ఉంది. బ్రిటన్ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న తీవ్ర అస్థిరత మరోసారి ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. బ్రిటన్ తాజా ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయకుండానే అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో గత 10 ఏళ్ల వ్యవధిలోనే బ్రిటన్ ఏకంగా ఆరుగురు ప్రధాన మంత్రులను మార్చినట్లయింది. ఒకప్పుడు ప్రపంచాన్ని శాసించిన ఒక అగ్రదేశంలో ఈ స్థాయి రాజకీయ సంక్షోభం తలెత్తడం ప్రజాస్వామ్య వ్యవస్థల స్థిరత్వంపై సరికొత్త చర్చకు దారితీస్తోంది. బ్రిటన్ రాజకీయాల చరిత్రను గమనిస్తే.. 2016 లో జరిగిన బ్రెక్సిట్ రెఫరెండం తర్వాత అక్కడ స్థిరమైన ప్రభుత్వం అనేది లేకుండా మారింది. నాటి ప్రధాని డేవిడ్ కామెరూన్ రాజీనామా తర్వాత తెరిసా మే, ఆపై బోరిస్ జాన్సన్, కేవలం 45 రోజులు మాత్రమే పదవిలో ఉన్న లిజ్ ట్రస్, ఆ తర్వాత భారత సంతతికి చెందిన రిషి సునక్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు పదవుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇటీవలే లేబర్ పార్టీని భారీ విజయంతో అధికారంలోకి తెచ్చిన కీర్ స్టార్మర్ సైతం దేశంలోని ఆర్థిక సవాళ్లు, అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఐదేళ్ల పూర్తి టర్మ్ ముగియకుండానే తప్పుకోవడంతో బ్రిటన్ పతనావస్థకు ఈ సంక్షోభం అద్దం పడుతోంది. సరిగ్గా ఇదే 10 ఏళ్ల కాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం సాధించిన రాజకీయ స్థిరత్వాన్ని ఇక్కడి పరిణామాలతో పోల్చి చూపిస్తున్నారు. లండన్ వీధుల్లో ప్రధానుల మార్పిడి ఒక ప్రహసనంగా మారిన తరుణంలో.. భారత్‌లో మాత్రం ఇదే దశాబ్ద కాలంలో కేవలం ఒకే ఒక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో స్థిరమైన పరిపాలన సాగుతోంది. ఈ రాజకీయ స్థిరత్వమే అంతర్జాతీయంగా భారతదేశ ఆర్థిక వృద్ధికి, దౌత్యపరమైన విజయాలకు ప్రధాన ఇంధనంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు బ్రిటన్ వంటి సంప్రదాయ ప్రజాస్వామ్య దేశాలు నాయకత్వ మార్పులతో, విధానపరమైన అస్థిరతతో కొట్టుమిట్టాడుతుంటే.. భారతదేశం వరుసగా మూడోసారి ఒకే నాయకత్వాన్ని ఎన్నుకుని స్థిరమైన విధానాలతో ముందుకు సాగుతోంది. కీర్ స్టార్మర్ రాజీనామాతో బ్రిటన్ తదుపరి ప్రధాని ఎవరనే ఉత్కంఠ నెలకొనగా.. గ్లోబల్ ఇన్వెస్టర్లు మాత్రం స్థిరత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన భారత్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి. 20వ శతాబ్దం మధ్య వరకు బ్రిటన్ తయారీ రంగంలో అగ్రగామిగా ఉండేది. అయితే కాలక్రమేణా భారీ పరిశ్రమలు క్షీణించాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఫైనాన్స్, బ్యాంకింగ్, సేవల రంగాలపై ఆధారపడిపోయింది. ప్రత్యేకించి లండన్ నగరం ప్రపంచ ఆర్థిక కేంద్రంగా ఎదిగింది. కానీ ఈ మార్పు దేశంలోని మిగతా ప్రాంతాలకు సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయింది. ఫలితంగా లండన్ అభివృద్ధి చెందుతుండగా, ఇతర ప్రాంతాలు వెనుకబడ్డాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత పరిస్థితులు మారడం ప్రారంభమయ్యాయి. అమెరికా ఆ తరువాత చైనా వంటి దేశాలు ఆర్థికంగా బలపడటంతో బ్రిటన్ తన ఆధిపత్యాన్ని క్రమంగా కోల్పోయింది. అయినప్పటికీ, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ రంగం, విద్య, సాంకేతికత వంటి రంగాల ద్వారా ప్రపంచంలో ప్రాధాన్య స్థానాన్ని కొనసాగించింది. బ్రిటన్ ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణం ఉత్పాదక రంగం బలహీనపడటం. గత మూడు దశాబ్దాలుగా తయారీ పరిశ్రమల ప్రాధాన్యం తగ్గిపోయింది. పరిశ్రమలు తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయగల దేశాలకు తరలిపోయాయి. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ అధికంగా ఫైనాన్షియల్ సర్వీసులపై ఆధారపడిపోయింది. ముఖ్యంగా లండన్ నగరం కేంద్రంగా బ్యాంకింగ్, ఇన్వెస్ట్‌మెంట్ రంగాలు విస్తరించాయి. కానీ ఈ రంగాలు దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయాయి. లండన్ సంపన్నంగా మారుతుంటే, ఇతర ప్రాంతాలు వెనుకబడిపోయాయి. 2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం బ్రిటన్‌కు పెద్ద దెబ్బగా మారింది. బ్యాంకింగ్ రంగంపై అధిక ఆధారపడటం కారణంగా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఆ తర్వాత ప్రభుత్వం భారీ వ్యయ నియంత్రణ విధానాలను అమలు చేసింది. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం వల్ల ఆరోగ్యం, విద్య, స్థానిక సంస్థలు, సామాజిక సంక్షేమ రంగాలు నిధుల కొరతను ఎదుర్కొన్నాయి. ఈ ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. ప్రజా సేవల నాణ్యత క్రమంగా పడిపోయింది. బ్రిటన్ ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే దీర్ఘకాలిక నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం. ఉత్పాదక రంగాన్ని పునరుద్ధరించడం, టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెంచడం, గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం, విద్య నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం కీలకం. అలాగే ప్రాంతీయ అసమానతలను తగ్గించి లండన్ వెలుపల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. బ్రిటన్ ఒక్కసారిగా కుప్పకూలిపోతున్న దేశం కాదు. కానీ గత కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక సమస్యలు ఇప్పుడు స్పష్టంగా బయటపడుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచాన్ని నడిపించిన దేశం, నేడు తన ఆర్థిక భవిష్యత్తును తిరిగి నిర్వచించుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభం నుంచి బయటపడగలదా లేదా అనేది రాబోయే సంవత్సరాల్లో తీసుకునే రాజకీయ, ఆర్థిక నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మాత్రం బ్రిటన్ ఒక కీలక మలుపు వద్ద నిలబడి ఉంది.

# డీ లిమిటేషన్ వరకు వైసీపీ కాపు నేతల టైం పాస్!

విజయవాడ, జూన్ 23,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కాపు నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత వారిలో ఒక రకమైన భయం ఉంది. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే వారంతా కొనసాగుతున్నారు. కూటమి పార్టీలో చేరాలనుకున్నా.. ఆ మూడు పార్టీల నాయకత్వాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో వైసీపీలోనే ఉంటూ కాస్త హడావిడి చేస్తున్నారే తప్ప.. మనస్ఫూర్తిగా పనిచేయని కాపు నేతలు వైసీపీలో అధికంగా ఉన్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో అయితే ఉన్నామంటే ఉన్నాం అన్నట్టు వైసిపిలో కొనసాగుతున్నారు. రెండేళ్లు అవుతున్నా పార్టీలో ఎటువంటి పురోగతి లేదు. పుంజుకున్న దాఖలాలు లేవు. ఆపై కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీలో ఉంటే తమ పొలిటికల్ కెరీర్ క్లోజ్ అయిపోతుందని భయం ఆ నేతల్లో ఉందిమొన్నటి ఎన్నికల్లో కూటమికి రికార్డు స్థాయిలో మెజారిటీ లభించింది. ఆ ఫలితాలు చూశాక చాలామంది వైసిపి నేతలకు భవిష్యత్తుపై ఆశలు పోయాయి. అందుకే కూటమి పార్టీల్లోకి జంప్ కావాలని భావించారు. కానీ స్థానిక రాజకీయాల దృష్ట్యా కూటమి పార్టీల నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఈ నేతలంతా అటు వెళ్లలేక.. ఇటు ఉండలేక వైసీపీలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వైసీపీలో ఉంటూ ఉనికి కోసం వారు చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. మళ్లీ ఇప్పుడు కాపు ఆత్మీయ సదస్సులు అంటూ సరికొత్త రాగాలు అందుకుంటున్నారు. నిన్ననే కాపు నేతల ఆత్మీయ సదస్సు జరిగింది. కాపులకు రాజ్యాధికారం కావాలన్నట్టు వారు మాట్లాడారు. వైసీపీకి దీంతో సంబంధం లేదు అని సంకేతాలు ఇచ్చారు. అయితే వీరు పార్టీ కోసం.. జగన్మోహన్ రెడ్డి కోసం ఈ ప్రయత్నం చేయలేదు. కేవలం అవకాశాల కోసం ఎదురు చూస్తున్నట్టు కనిపించారు. పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా కాపుల ఆత్మీయ సమావేశం పెట్టారు. కూటమి నుంచి పవన్ బయటకు వచ్చేలా ఒత్తిడి పెంచేందుకు ఈ ప్రయత్నం చేశారు. కానీ అంతకుమించి నిజం ఏంటంటే రాజకీయ భవిష్యత్తు ఇస్తామంటే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామంటే మాత్రం వీరంతా కూటమి గూటికి చేరడం ఖాయం. ముఖ్యంగా జనసేన వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలో డీలిమిటేషన్ జరగనున్న దృష్ట్యా దాదాపు 80 సీట్లు పెరుగుతాయి. వాటిలో వారి వారసులకు అవకాశం కల్పిస్తామన్న మరుక్షణం వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ కాపు ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహంలో భాగంగా జరగవచ్చు. కానీ వాటిని తమ వారసులకు ఒక రాజకీయ వారధిగా మార్చుకోవాలని చూస్తున్నారు నేతలు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఉన్న కాపు నాయకులు పునరాలోచనలో ఉన్నారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాం కాబట్టి అధినేత జగన్ ఆదేశాల ప్రకారం ఆత్మీయ సదస్సులు పెట్టాలని నిర్ణయించారు. కానీ ఇందులో మెజారిటీ కాపు నేతలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో డిలిమిటేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన మరుక్షణం ఏపీలో రాజకీయాలు మారిపోతాయి. ప్రస్తుతం వైసీపీలో ఉన్న కాపు నేతలంతా వచ్చే ఎన్నికల వరకు ఆ పార్టీలో ఉంటారు అనుకోవడం చాలా తప్పు. వారు కూటమి నుంచి వచ్చే గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అని జగన్ అనుకున్నారు. కానీ జస్ట్ టైం పాస్ అని కాపు నేతలు భావిస్తున్నారు. మొత్తానికైతే జూలైలో డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందిన మరుక్షణం చాలామంది కాపు నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయం. అటువంటి వారంతా టిడిపి కంటే జనసేన వైపు వెళ్తారు. అలా ప్లాన్ చేస్తున్నారన్నమాట.

# బీజేపీ గూటికి వైసీపీ ఎంపీలు

తిరుపతి జూన్ 23,

మళ్లీ కూటమిలో చేరికలు మొదలయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు మళ్ళీ పార్లమెంటు ముంగిటకు రానుంది. ఏపీలో దాదాపు 80 అసెంబ్లీ సీట్లతో పాటు 13 పార్లమెంటు సీట్లు పెరగనున్నాయి. అదే జరిగితే అధికార కూటమికి అభ్యర్థులు అవసరం ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోకపోవడంతో ఆ పార్టీ నేతలు జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలోనే జనసేన చేరికల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు బిజెపి సైతం ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. వైసీపీ ఎంపీలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోక్సభలో నలుగురు ఎంపీలు, రాజ్యసభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. వారిపై బిజెపి గురి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. వారు సైతం అవసరాల కోసం బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లు టాక్ నడుస్తోంది. ముఖ్యంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేరు వినిపిస్తోంది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. వైసీపీలో ఒక వెలుగు వెలిగారు ఈ ఇద్దరు తండ్రి కొడుకులు. కానీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అందుకే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బిజెపి వైపు చూస్తున్నట్లు మళ్లీ ప్రచారం మొదలైంది. మరోవైపు వివేకానంద రెడ్డి హత్య కేసులో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు అవినాష్ రెడ్డి. ఎంతకాలం జగన్మోహన్ రెడ్డి బిజెపితో ఉన్న స్నేహంతో అవినాష్ రెడ్డి బయటపడ్డారు. కానీ ఇప్పుడు వైసీపీ విషయంలో బిజెపి అభిప్రాయం మారింది. కోర్టు కూడా మళ్లీ విచారణ మొదలు పెట్టాలని సిబిఐ కు ఆదేశించే అవకాశం ఉంది. అదే జరిగితే అవినాష్ రెడ్డి అడ్డంగా బుక్ కావడం ఖాయం. అందుకే ఆయన సైతం బిజెపిని ఆశ్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి సైతం బిజెపికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. టీటీడీ లడ్డు కల్తీ కి సంబంధించి అభియోగాలు మోపుతూ విచారణ లోతుగా సాగింది. సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా బలమైన ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.. అందుకే ఆయన సైతం బిజెపి వైపు వచ్చేందుకు మంతనాలు సాగిస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది. అయితే ఈ ముగ్గురు జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులు. వారు పార్టీ మారుతారు అంటే అంత సులువు కాదు. పైగా వీరి అవసరం బిజెపికి ప్రస్తుతం లేదు. మీరు బిజెపిలో కేవలం ఇబ్బందులను దృష్ట్యా వెళ్తారే తప్ప.. వీరికంటూ వైసీపీపై ఎటువంటి అసంతృప్తి లేదు. పైగా టిడిపి నుంచి అనేక రకాల అభ్యంతరాలు ఉంటాయి. మీరు ఎట్టి పరిస్థితుల్లో బిజెపిలో చేరే అవకాశం లేనట్టు చాలామంది కొట్టి పారేస్తున్నారు.

## సైకిల్ ఎక్కనున్న మహీధర్ రెడ్డి

ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఒకరు గుడ్ బై చెప్పనున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు దాదాపు సిద్ధపడ్డారు. గత కొంతకాలంగా జగన్మోహన్ రెడ్డి తీరుతో ఆగ్రహంగా ఉన్నారు. జగన్ వైఖరిలో మార్పు రాకపోవడంతో పార్టీని వీటడమే మేలన్న నిర్ణయానికి ఆయన వచ్చారు. కార్యకర్తలతో వరుసగా భేటీలు నిర్వహిస్తూ వచ్చిన ఆయన పార్టీకి రాజీనామా చేసేందుకు డిసైడ్ అయ్యారు. ఆయనే నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన నైరాస్యం అలముకుంది. ఇప్పుడు మహీధర్ రెడ్డి గుడ్ బై చెబితే మరింత సంక్షోభం ఖాయం ఆ పార్టీకి. మానుగుంట మహిధర్ రెడ్డికి కందుకూరు రాజకీయాల్లో మంచి నేపథ్యం ఉంది. బలమైన క్యాడర్ కూడా ఉంది. మానుగుంట ఆదినారాయణ రెడ్డి వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ద్వారా. 1989లో తొలిసారిగా కందుకూరు నుంచి పోటీ చేసి గెలిచారు. 1994లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఓటమి చవి చూశారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో సైతం విజయాన్ని దక్కించుకున్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా కూడా వ్యవహరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కీలకమైన మున్సిపల్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2014 ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019లో మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు.. 2024 ఎన్నికల్లో జగన్ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు మహిధర్ రెడ్డి దూరంగా ఉన్నారు. దాదాపు రెండేళ్లుగా ఆయన పార్టీలో యాక్టివ్ గా లేరు. ఇటీవల వరుసగా పార్టీ శ్రేణులతో పాటు అనుచరులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. పసుపు కండువా కప్పుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉండి.. ఆ తరువాత నెల్లూరు జిల్లాలో విలీనమైన కందుకూరు నియోజకవర్గంలో మహీధర్ రెడ్డి టిడిపిలో చేరితే ఒక ఊపు రావడం ఖాయం అని విశ్లేషకులు భావిస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, క్లీన్ ఇమేజ్ ఉన్న మహిధర్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడితే కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపడం ఖాయం. మహీధర్ రెడ్డిని పార్టీని వీడకుండా జగన్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలితం ఇవ్వడం లేదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుగులు

విశాఖపట్టణం, జూన్ 23, (న

ఉత్తరాంధ్ర పై వెనుకబాటు ఒక అపవాదు ఉంది. విశాఖ జిల్లాను పక్కన పెడితే విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నాయన్నది ఇప్పటివరకు ఉన్న ప్రచారం. అయితే దానికి చెక్ పడనుంది. ఉత్తరాంధ్ర అన్ని విధాల అభివృద్ధికి పునాది పడింది. వచ్చే నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితం చేయనున్నారు. మరోవైపు విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్ రాకతో.. ఐటీ అనుబంధ పరిశ్రమల చూపు విశాఖ వైపు ఉంది. కేవలం విశాఖ మాత్రమే కాదు విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనేది ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్గా నిలవనుంది. అన్ని రంగాల అభివృద్ధికి ఇది దోహదం కానుంది. పైగా సువిశాల తీర ప్రాంతం ఉత్తరాంధ్ర సొంతం. పర్యాటకంగానూ చాలా కీలక ప్రాజెక్టులు నిర్మితం కానున్నాయి ఉత్తరాంధ్రలో. కేవలం ఉత్తరాంధ్ర మాత్రమే కాదు పక్కనే ఉన్న ఒడిస్సా, చత్తీస్గడ్ ప్రజలు సైతం భోగాపురం ఎయిర్పోర్ట్ మీదుగా రాకపోకలు సాగించనున్నారు. కచ్చితంగా ఇది విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు కలిసి వచ్చే అంశం. ఇతర రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తే ఆదాయం భారీ స్థాయిలో సమకూరే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖ- రాయపూర్ గ్రీన్ హైవే ఈ ఏడాది అందుబాటులోకి రానుంది. ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వరకు 500 కిలోమీటర్ల మేర ఈ రహదారి దాదాపు నిర్మితమైంది. దీంతో ఉత్తరాది రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో తయారీ రంగ పరిశ్రమలతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మరింత అభివృద్ధి కానున్నాయి. శ్రీకాకుళంలో కొబ్బరి జీడి ఉత్పత్తులకు జాతీయస్థాయి మార్కెట్ కలగనుంది. వీటితో పాటు అటవీ ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులకు సైతం మార్కెట్ సదుపాయం రానుంది. రవాణా మరింత మెరుగు పడనుంది. రవాణా అందుబాటులోకి రావడంతో ఔత్సాహికులు పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి చూపుతారు. భారీగా పెట్టుబడులు కూడా పెడతారు. మరో రెండేళ్లలో గూగుల్ డేటా సెంటర్ నిర్మితం కానుంది. మరోవైపు రిలయన్స్ డేటా సెంటర్ సైతం ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఐటి అనుబంధ పరిశ్రమలు కేవలం విశాఖకు మాత్రమే పరిమితం కావడం లేదు. విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఇవి ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరోవైపు శ్రీకాకుళం జిల్లాలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. కోస్టల్ క్యారిడార్ తో పాటు మూడో రైల్వే లైన్ నిర్మాణం కానుంది. ఇలా రవాణా పరంగా కనెక్టివిటీ పెంచుకుంటోంది ఉత్తరాంధ్ర. తద్వారా మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది అన్నమాట.

# మారని ఆక్వా కంపెనీలు

భీమవరం, జూన్ 23, (

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా సాగు సంక్షోభంలో కూరుకుపోతున్న తరుణంలో, ఆక్వా ఫీడ్ తయారీ కంపెనీలు సాగుదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. నిలకడలేని మార్కెట్ ధరలు, పెరిగిన పెట్టుబడులతో నష్టాల్లో ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న చొరవకు ఫీడ్ కంపెనీలు మొండిచేయి చూపించాయి. ఫీడ్ ధరలను ఆశించిన స్థాయిలో తగ్గించకుండా కంపెనీలు తమ ఏకపక్ష వైఖరిని ప్రదర్శిస్తుండటంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ఆక్వా ఫీడ్ ధరను కిలోకు కనీసం రూ. 4 చొప్పున తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫీడ్ తయారీ కంపెనీలకు స్పష్టమైన సూచనలు చేసింది. అయితే, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయి. కేవలం రూ. 2 మాత్రమే తగ్గిస్తున్నట్లు పేర్కొంటూ ఫీడ్ తయారీ అసోసియేషన్లు ఒక లేఖను విడుదల చేశాయి. ప్రభుత్వ ప్రతిపాదనలో సగం మాత్రమే తగ్గించి చేతులు దులుపుకోవాలని చూడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫీడ్ కంపెనీల ఈ మొండి వైఖరిపై ఆక్వా సాగుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు, విత్తనం ధరలు, రవాణా ఖర్చులు పెరిగిపోయి ఆక్వా సాగు భారంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో మేత ధరలపై కార్పొరేట్ కంపెనీలు సిండికేట్‌గా మారి దోపిడీ చేస్తున్నాయని, ప్రభుత్వం చెప్పిన ధర తగ్గింపును అమలు చేయకపోవడం దుర్మార్గమని ఆరోపిస్తున్నారు.

# రైల్వేజంక్షన్ గా కుప్పం

తిరుపతి, జూన్ 23, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త రైల్వే జంక్షన్ అందుబాటులోకి రానుంది. రెండేళ్లలో కుప్పం రైల్వే జంక్షన్‌గా మారనుంది. కర్ణాటకలోని మారికుప్పం నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకూ కొత్త రైల్వేట్రాక్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పనులలో రైల్వే అధికారులు వేగం పెంచారు. ప్రస్తుతం ఈ మార్గంలోని భూములను చదును చేసే పనులు జరుగుతున్నాయి. కర్ణాటక సరిహద్దుల నుంచి ఏపీ సరిహద్దు వరకు భూమిని చదును చేసే పనులను చేపడుతున్నారు. ఇందులో ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి . అలాగే బిసానత్తం నుంచి కుప్పం వరకు 18 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం 269 ఎకరాల భూమిని సేకరించారు. ఈ నూతన రైలు మార్గం ఏర్పాటు కోసం రూ.363 కోట్లు అంచనాలతో పనులు జరుగుతున్నాయి. 2028 మార్చికల్లా పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో ఉంటుంది కుప్పం. రెండు రాష్ట్రాలకు సుమారుగా 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చెన్నై బెంగళూరు రైల్వే మార్గంలో కుప్పం రైల్వేస్టేషన్ ఉండటంతో.. రోజూ పదుల సంఖ్యలో రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వేశాఖ కుప్పం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలోనే 2011లో కుప్పం - మారికుప్పం మధ్యన కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారు. 23.7 కి.మీ. మేరకు కుప్పం రామకుప్పం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ అధికారులు ప్రణాళికలు రచించారు. కుప్పం, మల్దేపల్లె, నక్కనపల్లి, గుండ్లసాగరం, కనమనపల్లె, అగరం, కుప్పిగానిపల్లి, కోటచెంబగిరి, పొగురుపల్లె, బిసానత్తం, అత్తిసత్తం మీదుగా మారికుప్పం వరకూ ఈ ట్రాక్ నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే భూసేకరణ పూర్తి చేసింది. అలాగే మారికుప్పం ప్రాంతం నుంచి కర్ణాటక సరిహద్దు వరకు పనులు జరుగుతున్నాయి.

# శ్రీవాణి నిధులు షిర్డికి ఇవ్వడం లేదా

విజయవాడ, జూన్ 23,

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల నుంచి భారీ సంఖ్యలో విరాళాలు అందుతున్నాయి. ఈ నిధులతో వెంకన్న ఆలయాలతో పాటు ఇతరత్రా ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు సమర్పిస్తున్న విరాళాలను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలక మండలి నిర్ణయం మేరకు వెచ్చిస్తున్నారు. అయితే షిరిడీ సాయి మందిరాలకు ఈ నిధులు అందడం లేదు. ఇదే విషయంపై తాజాగా వచ్చిన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ట్రస్టు నిధుల వినియోగంపై మరోమారు స్పష్టత ఇచ్చారు.శ్రీవాణి నిధులను హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొన్న ఆలయాలకు మాత్రమే వెచ్చించాల్సి ఉంది. ఈ నిబంధన మేరకే టీటీడీ నిర్ణయం తీసుకుంటూ ఉంది. తిరుమలతో పాటు ఇతరత్రా హిందూ ఆలయాలన్నింటికీ దాదాపుగా ఈ ట్రస్టు నిధులను వెచ్చించే అవకాశం ఉంది. అయితే షిరిడీ సాయి ఆలయాల విషయానికి వచ్చేసరికి ఈ ట్రస్టు నిధులను వెచ్చించడానికి వీల్లేని పరిస్థితులు ఉన్నాయి. ఎందుకంటే షిరిడీ సాయి ఆలయం హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొనబడలేదు. హిందూ ధర్మశాస్త్రాల్లో పేర్కొన్న దేవాదిదేవుల ఆలయాల వృద్ధి కోసం మాత్రమే ఈ నిధులు వెచ్చించాలని ఓ స్పష్టమైన నిబంధన అమలు అవుతోంది.ఇవే అంశాలను ప్రస్తావించిన మంత్రి ఆనం? అయినా శ్రీవాణి ట్రస్టు నిధుల కోసం వేచి చూసే పరిస్థితి షిరిడీ సాయి ఆలయానికి లేదని చెప్పారు. హిందూ దేవుళ్లకు కేవలం హిందువులు మాత్రమే భక్తులుగా కొనసాగుతుండగా? షిరిడీ సాయికి హిందువులతో పాటుగా ఇతర మతాలకు చెందిన వారు కూడా భక్తులుగా ఉన్న విషయాన్ని మంత్రి తెలిపారు.పౌరాణిక హిందూ ధర్మశాస్త్రాలు, ఆగమ సంప్రదాయాల్లో షిర్డీ సాయికి స్థానం లేదని, శ్రీవాణి నిధులను సనాతన ధర్మ ప్రచారం, వైదిక సంప్రదాయాల పరిరక్షణ కోసమే వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. షిర్డీ సాయి ఆలయాల్లో ఆగమ శాస్త్రాల ప్రకారం పూజా విధానాలు జరగవని కూడా అభిప్రాయపడ్డారు. షిర్డీ సాయిబాబా అంశం గతంలోనూ వివాదాలకు కేంద్రబిందువైంది. సాయిబాబాను హిందూ దేవతలతో సమానంగా ఆరాధించాలా వద్దా అనే అంశంపై పీఠాధిపతులు, హిందూ మత సంస్థలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు షిర్డీ సాయిబాబాను విశ్వసిస్తూ పూజిస్తుండటంతో ఈ అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది.ఇదిలా ఉండగా, శ్రీవాణి నిధులతో ఆలయాల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం మరింత విస్తరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు టిడ్కో కాలనీలో తొలి ఆలయ నిర్మాణాన్ని జూలైలో ప్రారంభిస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ రెండేళ్ల ప్రగతి నివేదికను వివరిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా మంత్రి ప్రస్తావించారు. ధూపదీప నైవేద్య పథకం కింద అర్హత కలిగిన ఆలయాల బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెల రూ.10 వేల చొప్పున జమ చేస్తున్నామని చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం కోసం 'సర్వ శ్రేయోనిధి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.అంతేకాకుండా షిరిడీ సాయి భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి ద్వారా పోగవుతున్న విరాళాలతోనే షిరిడీ సాయి ఆలయాలు ఆశించిన దానికంటే కూడా అదికంగానే విస్తరిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి నిధులు తీసుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని ఆయన తెలిపారు

# సిక్కోలులో మాధురి శీనుల సీన్...

శ్రీకాకుళం, జూన్ 23,

త్తరాంధ్ర రాజకీయాల్లో , సోషల్ మీడియా వేదికలపై ఎప్పుడూ ఏదో ఒక హాట్ టాపిక్ తో హల్‌చల్ చేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఆయన సహచరిణి మాధురి జోడీ.. తాజాగా కొత్తూరు పోలీస్ స్టేషన్ వేదికగా మరో హైడ్రామాకు తెరలేపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై గతంలో దువ్వాడ శ్రీనివాస్ చేసిన అనుచిత వ్యాఖ్యల కేసులో



విచారణ నిమిత్తం పోలీసులు నోటీసులు జారీ చేయడంతో.. ఈ ఇద్దరూ కలిసి కొత్తూరు పీఎస్‌కు హాజరయ్యారు. అయితే, లోపల పోలీసులు దువ్వాడను గదిలో కూర్చోబెట్టి లీగల్ విచారణ జరుపుతుంటే.. బయట మాత్రం మాధురి యూట్యూబ్ ఛానళ్లు, మైకుల ముందు సినిమా రేంజ్ లో డైలాగులు కొడుతూ సీన్ క్రియేట్ చేశారు.పోలీస్ స్టేషన్ గేటు వద్ద నిలబడి, సోషల్ మీడియా ఛానళ్ల కెమెరాలను చూస్తూ మాధురి వదిలిన పవర్ ఫుల్ డైలాగులు కొట్టారు. ఈ జిల్లాలో పోలీసులకు మరే క్రైమ్‌లు దొరకలేదా.. మా ఆయనే దొరికాడా? దువ్వాడ శ్రీనివాస్‌కి ఏమైనా అయితే నేను చూస్తూ ఊరుకోను.. మా ఆయన్ని ఇంతలా హింసిస్తున్న ఆ నా కొడుకులను అసలు వదలను! అంటూ ఆమె ఉగ్రరూపం ప్రదర్శించారు. ఎప్పుడో పాత ఫిర్యాదును పట్టుకుని ఇప్పుడు విచారణకు రమ్మనడం వెనుక కక్షసాధింపు ఉందంటూ అమె అంటున్నారు. మా ఆయన చేసింది తప్పైతే, పవన్ కళ్యాణ్ చేసింది తప్పు కాదా? పవన్ కళ్యాణ్ మా నేత జగన్‌ని తిట్టొచ్చు.. కానీ మా శ్రీను మాత్రం పవన్‌ను తిట్టకూడదా అంటూ సమానత్వ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని పర్యాయాలు విచారణకు పిలిచినా తాము తగ్గేదే లేదని చాలెంజ్ కూడాచేశారు. నే.. లోపల విచారణ తర్వాత పోలీసులు దువ్వాడను అరెస్ట్ చేస్తారా లేక వదిలేస్తారా అనే ఉత్కంఠను తానే స్వయంగా బిల్డప్ చేశారు. వ్యూస్ కోసం ఆరాటపడే కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ఆమె ఇచ్చిన ఈ ఎలివేషన్లను భలేగా ఎంకరేజ్ చేస్తూ లైవ్‌లు పెట్టడంతో కొత్తూరు పీఎస్ పరిసరాలు కాస్తా పొలిటికల్ షూటింగ్ స్పాట్‌ను తలపించాయి. చట్టపరమైన ఒక సాధారణ పోలీస్ విచారణను సైతం తమకు అనుకూలంగా మార్చుకుని, మీడియాలో స్పేస్ సంపాదించడంలో ఈ జోడీ సక్సెస్ అయిందనే చెప్పాలి. ఒకవైపు దువ్వాడ శ్రీనివాస్ లోపల కామ్ గా సమాధానాలు చెప్పుకుంటుంటే.. బయట మాధురి క్రియేట్ చేసిన ఈ భారీ డైలాగుల షో మాత్రం వైరల్‌గా మారింది.

# కూలీలను కబళించిన ప్రమాదం.. టైరు పేలడంతో బోల్తాపడ్డ టాటా ఏస్, ముగ్గురు మృతి

రాజమహేంద్రవరం జూన్ 23, (

తూర్పుగోదావరి జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రంగంపేట మండలం వడిశలేరు ? రంగంపేట మధ్య టాటా ఏస్ గూడ్స్ వాహనం టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు.

పోలీసుల వివరాల ప్రకారం, సామర్లకోట, పిఠాపురం ప్రాంతాలకు చెందిన కూలీలు బాపట్ల జిల్లా కొల్లూరులో రెడీమిక్స్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని స్వగ్రామాలకు తిరిగి వస్తున్నారు. కూలీలతో పాటు నిర్మాణ సామగ్రిని కూడా వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం సంభవించింది.

మృతులను సామర్లకోటకు చెందిన మాసకపల్లి బాబు, మురమళ్ల రాజు, కాకాడ రాజుగా గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతదేహాలను పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి (జీజీహెచ్) పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమికంగా టైరు పేలడమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు.

## మామిడి రైతు ఆత్మహత్యాయత్నం

చిత్తూరు జూన్ 23, (

చిత్తూరు జిల్లా జైన్ ఫ్యాక్టరీలో మామిడి రైతు ఆత్మహత్యాహత్నం చేసాడు. ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో తోటి రైతులు అడ్డుకున్నారు. బాధిత రైతు జీడీ నెల్లూరు మండలం బొమ్మవారిపల్లె చెందిన లోకేష్ నాయుడుగా గుర్తించారు. కళ్ళముందే అధికార పార్టీ నేతలు సిఫార్సుతో అడ్డదారుల్లో మామిడి లోడ్ ట్రాక్టర్లు జ్యూస్ ఫ్యాక్టరీలో దిగుమతి అంటూ రైతు ఆవేదన చెందాడు. నాలుగు రోజులుగా జ్యూస్ ఫ్యాక్టరీ ఎదుట పడిగాపులు కాస్తున్న టోకెన్ నంబర్ కేటాయించడం లేదని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో జైన్ ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన కు దిగారు. పంటను అమ్ముకోలేక మామిడి రైతులు అవస్థలు పడుతున్నారు.కనీస సదుపాయాలు లేక ట్రాక్టర్లలో, చెట్ల కింద తలదాచుకుంటున్నారు. ఇదే అదునుగా జోరుగా లోనికి సిఫారసు ట్రాక్టర్లు వెళడంతో రైతులు మండిపడుతున్నారు. సదుపాయాలు కల్పించి, సిఫారసులను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## తిరుమల లో భక్తులకు టోకరా

తిరుమల జూన్ 23, (

తిరుమలలో బయటపడిన మరో ఘరానా మోసం బయటపడింది. దాదాపు ఆరవై మంది భక్తులు దళారీని నమ్మి మోసపోయారు. టీటీడీ ఉద్యోగుల సిఫార్సు లేఖల పేరుతో మోసం జరిగింది. సుప్రభాత సేవ ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి నుండి 6 వేలు వసూలు చేసారు. రూ.3 లక్షల 60 వేలు ఫోన్ ఫే ద్వారా భక్తులు పంపారు. గుంటూరు, హైదరాబాదు, కర్ణాటక నుండి వచ్చిన భక్తులను మోసం చేసిన దళారులు. దళారీ నిమ్మల శ్రీనివాసులు మధ్యాహ్నం నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దాంతో అంత దూరం నుంచి వచ్చిన భక్తులు లబోదిబోమంటున్నారు. విజిలెన్స్, పోలీసు అధికారులు విచారిస్తున్నారు.

# ఏపీలో రెడీగా మరో విద్యాసంస్థ

## రూ. 234 కోట్ల భారీ వ్యయం.. 50 ఎకరాల్లో వరల్డ్ క్లాస్ క్యాంపస్!

నెల్లూరు, జూన్ 23, (

ఆంధ్రప్రదేశ్ విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం మరో భారీ కానుకను అందించింది. నెల్లూరు వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ ప్రతిష్టాత్మక క్యాంపస్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు వీలుగా ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. మైసూర్ తర్వాత దక్షిణ భారతదేశంలోనే రెండవ ఆర్ఐఈ క్యాంపస్‌గా నెల్లూరు రూపుదిద్దుకోనుంది.ఈ ప్రపంచస్థాయి క్యాంపస్‌ను నెల్లూరులో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత ఆధునిక వసతులతో నిర్మించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 234.36 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ అత్యాధునిక క్యాంపస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ తరగతి గదులు, పరిశోధనా కేంద్రాలు , అత్యాధునిక లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్‌తో పాటు విద్యార్థులు, అధ్యాపకులకు అవసరమైన హాస్టల్, వసతి గృహాల సముదాయాలను నిర్మించనున్నారు. పర్యావరణ అనుకూలమైన గ్రీన్ క్యాంపస్ నమూనాతో ఈ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేశారు.ఎన్‌సీఈఆర్‌టీ పరిధిలో పనిచేసే ఈ నెల్లూరు ఆర్ఐఈ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల విద్యా అవసరాలను తీర్చనుంది. దక్షిణ భారతదేశంలోనే ఉపాధ్యాయ విద్య , అధ్యాపక శిక్షణ, విద్యా పరిశోధనల్లో ఒక ప్రధాన హబ్‌గా ఇది అవతరించనుంది. జాతీయ విద్యా విధానం కు అనుగుణంగా ఇక్కడ బోధనా పద్ధతులపై సరికొత్త పరిశోధనలు జరగనున్నాయి. నూతన తరం ఉపాధ్యాయులను తీర్చిదిద్దడంలో ఈ సంస్థ అత్యంత కీలక పాత్ర పోషించనుంది.గతంలో ఈ ప్రాజెక్టు మంజూరైనప్పటికీ వివిధ కారణాల వల్ల ఆలస్యమవగా.. ఇప్పుడు మాస్టర్ ప్లాన్ విడుదల కావడం, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ప్రక్రియ తుది దశకు చేరడంతో నెల్లూరు ప్రజల్లో , విద్యా వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ అనుమతులు రాగానే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి.

# చంద్రబాబు సర్కార్ ప్రోగ్రెస్ రిపోర్ట్ - ఆ శాఖతో మొదలు

విజయవాడ, జూన్ 23

ఏపీలో రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న కూటమి సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇందులో భాగంగా ప్రోగ్రెస్ రిపోర్టుల్ని విడుదల చేయబోతోంది. ఈ రెండేళ్లలో కీలకమైన 10 రంగాల్లో ఏం సాధించారన్న దానిపై ఈ నివేదికలు ఉండబోతున్నాయి. వీటిలో తొలి నివేదికను విద్యుత్ శాఖపై ఇవాళ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత కూడా ప్రభుత్వ శాఖల పనితీరు విషయంలో ప్రజల్లో పూర్తి సంతృప్తి కనిపించడం లేదు. దీంతో ఆయా శాఖల్ని ఈ రెండేళ్లలో తామేం చేశారో చెప్పుకునేలా సీఎం చంద్రబాబు ఈ నివేదికల్ని విడుదల చేయిస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాల్ని శాఖల వారీగా చెప్పుకునేందుకు వీలుంటుంది. కీలక మైన శాఖల నివేదికల్ని మాత్రం సీఎం చంద్రబాబు స్వయంగా విడుదల చేసే అవకాశం ఉంది.విద్యుత్ శాఖపై సమీక్షలో ఈ రెండేళ్లలో కరెంటు ఛార్జీలు పెంచకపోవడం, అప్పటికే ఉన్న ఛార్జీల్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, రాష్టంలో విద్యుత్ సరఫరా తీరు, వ్యవసాయ విద్యుత్, ఇతర రంగాలకు ఇస్తున్న విద్యుత్ ను మెరుగుపర్చడం వంటి పలు అంశాల్ని ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. ఈ నివేదికల విడుదల ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల స్పందన వస్తుందని చంద్రబాబు ఆశిస్తున్నారు. దీంతో ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని మంత్రులకు సీఎంవో నుంచి ఫోన్లు వెళ్లినట్లు తెలుస్తోంది.

# పరవాడ పారిశ్రామిక వాటికలో అగ్ని ప్రమాదం నలుగురు మృతి

అనకాపల్లి

అనకాపల్లి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పరవాడ మండలంలోని ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో ఉన్న దక్షిణ ఎనర్జీ కంపెనీలో భారీ అగ్నిప్రమా దం సంభవించింది.ప్రమాదం జరి గిన వెంటనే మంటలు వేగంగా వ్యాపించడంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందు తోంది.ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చీలిక దిశగా సమాజ్ వాదీ పార్టీ

లక్నో, జూన్ 23,

తృణమూల్ కాంగ్రెస్ లో చీలికలు, శివసేన ఉద్ధవ్ వర్గంలో చీలికలు.. తాజాగా మరో పార్టీ కూడా చీలిక దిశగా ప్రయాణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమాజ్ వాదీ పార్టీ. యూపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ వార్త పెద్ద సంచలనం రేపుతోంది.సమాజ్ వాదీ ఎంపీలంతా బీజేపీ వైపు చూస్తున్నట్లు మంత్రి ఓం ప్రకాశ్ రాజ్ భర్ పెద్ద బాంబు పేల్చారు. దీంతో దేశ రాజకీయాలు ఆసక్తిగా మారాయి.సమాజ్ వాదీ పార్టీలో భారీ చీలిక తప్పదని, ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే బీజేపీ వైపు వెళ్లేందుకు సిద్ధంగా వున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మహారాష్ట్రపైనే దృష్టి పెట్టొద్దని, ఇప్పుడు యూపీ వంతు వచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ఎవరైనా కొనుగోలు కావడానికి సిద్ధంగా వుంటేనే వారిని ఎవరైనా కొనుగోలు చేస్తారు. మహారాష్ట్ర గురించే కాకుండా యూపీ పై కూడా దృష్టి నిలపాలని మంత్రి అందులో పేర్కొన్నారు.సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిలేష్ యాదవ్ బాబాయి అయిన రామ్ గోపాల్ యాదవ్ ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ఒక లేఖను అందజేశారని, ఆ లేఖ పార్టీలోని ఒక వర్గం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై సమాజ్‌వాదీ పార్టీ లేదా బీజేపీ నుండి ఎటువంటి స్పష్టతా రాలేదు.తృణమూల్ కాంగ్రెస్ లేదా శివసేన లో జరిగినట్లుగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన సమాజ్‌వాదీ పార్టీలో ప్రస్తుతం చీలిక వచ్చే అవకాశం లేదని అక్కడి రాజకీయ పరిశీలకులు మరియు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఇటీవల కొన్ని అంతర్గత విభేదాలు మాత్రం వున్నట్లు సమాచారం.027 ఎన్నికలకు ముందు టికెట్ల కేటాయింపు విషయంలో కొందరు నాయకుల మధ్య అసంతృప్తి తలెత్తే అవకాశం ఉందని, ఇది పార్టీ మరియు అఖిలేష్ ప్రణాళికలకు విఘాతం కలిగించవచ్చని వారు భావిస్తున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో జరిగిన క్రాస్-వోటింగ్ ఉదంతాలతో కూడా పరిశీలకులు దీనిని ముడిపెడుతున్నారు.క్షణవే చీలిక వచ్చే సూచనలేవీ కనిపించనప్పటికీ, రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఖచ్చితంగా ఒక రకమైన ప్రకంపనలను రేకెత్తించాయి. ఏది ఏమైనా, రాజకీయాల్లో ఏం జరుగుతుందో అంచనా వేయడం కష్టం; ఎప్పుడు మిత్రులు అకస్మాత్తుగా శత్రువులుగా మారుతారో, లేదా ఎప్పుడు చిరకాల రాజకీయ ప్రత్యర్థులు ఊహించని విధంగా మిత్రులుగా మారతారో ఎవరూ చెప్పలేంఅయితే, ఒకవేళ ఎస్పీలో చీలిక ఏర్పడితే, దాని ప్రభావం ప్రధానంగా వచ్చే ఏడాది?అంటే 2027లో?జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై పడుతుంది. అంతేకాకుండా, పార్లమెంటరీ సమీకరణాలు కూడా మారవచ్చు. ప్రస్తుతం రాజ్యసభలో ఎస్పీ ప్రధాన ప్రతిపక్ష పార్టీలలో ఒకటిగా ఉంది, అలాగే రామ్ గోపాల్ యాదవ్ ఆ పార్టీకి చెందిన ప్రముఖ వ్యక్తి మరియు బలమైన గొంతుకగా ఉన్నారు. రాజ్యసభలో సమాజ్‌వాదీ పార్టీకి మొత్తం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఒకవేళ పెద్ద సంఖ్యలో రాజ్యసభ ఎంపీలు పార్టీ మారితే, సభలో ప్రతిపక్షం బలహీనపడి, ప్రభుత్వం తన బిల్లులను సులభంగా ఆమోదించుకునే అవకాశం ఏర్పడుతుంది.

# మోసగించిన ఘటన పై ఇప్పటికే ఎ.ఎస్.ఐ. మురళిపై కేసు నమోదు

విజయనగరం జూన్ 23, (

పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ 2022 సం. జనవరి మాసంలో పూసపాటిరేగ పోలీసు స్టేషనులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్‌ఐగా పని చేస్తున్న బొండ మురళిపై చీటింగు కేసు గతంలోనే నమోదయ్యిందని, ఇప్పటికే అతడిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టినట్లుగా జిల్లా పోలీసు కార్యాయం నుండి జూన్ 22న విడుదల చేసిన ఒక ప్రకనటలో తెలిపారు.విజయనగరం పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ తన బంధువు, ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్‌ఐగా పని చేస్తున్న బొండ మురళితో కుదిరిన అవగాహన ప్రకారం పూసపాటిరేగ మండలం కుమిలి రెవెన్యూ పరిధిలో సర్వే నం. 343/29ఎ లోగల తన పేరున గల 29.5 సెంట్లు భూమిని రిజిస్ట్రేషను చేయడం జరిగింది. ఈ వ్యవహారంలో ఎఎస్‌ఐ బొండ మురళి తనకు ఇవ్వాల్సిన పూర్తి నగదును ఇవ్వలేదని, తనను నమ్మించి, మోసగించి, తన స్వంత భూమిని రిజిస్ట్రేషను చేయించుకున్నాడని, బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 2022 సం. జనవరి మాసంలో ఆకిర స్వాతిశ్రీ ఫిర్యాదు చేయగా, అప్పటి పూసపాటిరేగ ఎస్ఐ ఆర్.జయంతి ఎఎస్ఐ బొండ మురళిపై చీటింగు కేసు నమోదు చేసారన్నారు. ఈ ఘటనలో ఎఎస్ఐ బొండ మురళిని అప్పటి జిల్లా పోలీసు అధికారి తాత్కాలికంగా విధుల నుండి తొలగించడంతోపాటు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టడం జరిగిందన్నారు.

# విజయ్ బాటలో కన్నడ నటుడు చేతన్

బెంగళూరు, జూన్ 23,

కన్నడ చిత్రసీమలో విలక్షణ నటుడిగా రాణించి, సామాజిక ఉద్యమకారుడిగా గుర్తింపు తెచ్చుకున్న చేతన్ అహింసా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కర్ణాటకలోని సాంప్రదాయ పార్టీల అవినీతిపై సమరం ప్రకటిస్తూ.. రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. రాష్ట్రంలోని మొత్తం 224 నియోజక వర్గాల్లోనూ ఒంటరిగా అభ్యర్థులను నిలుపుతామని ప్రకటించిన ఆయన.. దశాబ్దాలుగా వెనుకబడిన ఉత్తర కర్ణాటక అభివృద్ధిని తమ ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారు. గతంలో పలు సామాజిక పోరాటాల వల్ల అరెస్టులు, కేంద్ర ప్రభుత్వం ఓసీఐ హోదా రద్దు వంటి తీవ్ర సవాళ్లు ఎదుర్కొన్న చేతన్.. ఇప్పుడు ఏకంగా పొలిటికల్ పార్టీతో కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ కూటములకు సవాల్ విసరడం సంచలనంగా మారింది కన్నడ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకుని, గత కొంతకాలంగా సామాజిక అంశాలపై నిరంతరం గళమెత్తుతున్న సామాజిక కార్యకర్త చేతన్ అహింసా.. తమిళనాడు సీఎం విజయ్ బాటలో నడుస్తున్నారు. ముఖ్యంగా ఆయనలాగే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కర్ణాటకలో ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను మార్చేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నాని చెబుతూ.. సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. అంతేకాకుండా రాబోయే 2028 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. తాను రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు.. చేతన్ అహింసా ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు. "ప్రస్తుతం కర్ణాటకలో ఉన్న అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అందుకే కర్ణాటక 2028 ఎన్నికల కోసం మేము ఒక సరికొత్త అవినీతి రహిత రాజకీయ పార్టీని నిర్మిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్థానాల్లోనూ ప్రజా పక్షాన నిలిచే అభ్యర్థులను నిలబెడతాం" అని ఆయన పేర్కొన్నారు. 'ఆ దినగలు', 'మైనా' వంటి విజయవంతమైన చిత్రాలతో కన్నడ ప్రేక్షకులకు దగ్గరైన చేతన్.. గత కొన్నేళ్లుగా సినిమాల కంటే సామాజిక ఉద్యమాల్లోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. కుల వివక్ష, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కులు, వాక్ స్వాతంత్ర్యం వంటి అంశాలపై ఆయన నిరంతరం పోరాడుతున్నారు.చేతన్ అహింసా స్థాపించబోయే ఈ నూతన పార్టీ ప్రధానంగా 'ఉత్తర కర్ణాటక' ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనలో దశాబ్దాలుగా ఈ ప్రాంతం తీవ్ర వివక్షకు గురవుతోందని, దక్షిణ జిల్లాలతో పోలిస్తే ఉత్తర కర్ణాటక ఎంతో వెనుకబడి ఉందనే అసంతృప్తి స్థానికుల్లో బలంగా ఉంది. ఈ ప్రాంత ప్రజల గొంతుకగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం తమ పార్టీ అగ్ర ప్రాధాన్యత ఇస్తుందని చేతన్ వివరించారు. కర్ణాటక రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ వంటి దిగ్గజ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు గతంలో చాలామంది ప్రముఖులు ప్రయత్నించినప్పటికీ.. ఆ ప్రయత్నాలు పెద్దగా సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో చేతన్ అహింసా అడుగులు ఏ మేరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది.సామాజిక అంశాలపై చేతన్ చేసే వ్యాఖ్యలు ఆయన్ను పలుమార్లు వివాదాల్లోకి నెట్టాయి. 2021లో బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయన అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత 2022లో కర్ణాటకలో తీవ్ర దుమారం రేపిన హిజాబ్ వివాదం సమయంలో హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు గానూ పోలీసులు ఆయనను రెండోసారి అదుపులోకి తీసుకున్నారు. ఈ వివాదాల తీవ్రత కారణంగా 2023లో కేంద్ర ప్రభుత్వం ఆయనపై 'దేశ వ్యతిరేక కార్యకలాపాల' ఆరోపణలు మోపుతూ.. ఆయనకు ఉన్న ఓవర్సీస్ సిటిజన్ షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) హోదాను రద్దు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చేతన్ కోర్టులో సవాలు చేశారు. ప్రభుత్వం తన అసమ్మతి గొంతును నొక్కేందుకే రాజకీయ ప్రేరేపితంగా ఈ చర్యకు పాల్పడిందని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ఈ అన్ని ఆటంకాలను ఎదుర్కొంటూనే.. ఇప్పుడు ఏకంగా పొలిటికల్ పార్టీ స్థాపించి ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో కన్నడనాట రాజకీయ వేడి ఒక్కసారిగా రాజుకుంది.కన్న2017లో విలక్షణ నటుడు ఉపేంద్ర సైతం రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా సరికొత్త రాజకీయ పార్టీని కూడా ప్రకటించారు. 'కర్ణాటక ప్రజ్ఞావంత జనతాపక్ష పార్టీ' పేరుతో లోగోను కూడా ఆవిష్కరించారు. బెంగళూరులోని గాంధీభవన్ వేదికగా ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. పేదలకు సేవ చేయడమే తన లక్ష్యం, పార్టీ లక్ష్యమంటూ తీసుకొచ్చిన ఈ పార్టీ.. ఆ తర్వాత కొంత కాలానికే మసకన పడింది. ఎన్నికల్లో రెండు శాతం ఓట్లు కూడా రావాలంటూ పార్టీ అధినేతలు చెప్పగా.. ఉపేంద్ర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరబోతున్నట్లు వార్తలు వచ్చాయి

# రంగు రంగుల కాగితాలతో హైదరాబాద్‌లో జనాభా లెక్కలు

హైదరాబాద్, జూన్ 23,

సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలోనే హైదరాబాద్ సంస్థానం జనాభా గణనలో సరికొత్త రికార్డు సృష్టించింది. 1901 నాటి నిజాం రాజ్యంలో కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు లేకుండానే కేవలం రంగుల కాగితాలు, ప్రత్యేక చిహ్నాల సాయంతో జనాభాను అత్యంత ఖచ్చితంగా లెక్కించారు. అంతకుముందున్న సంక్లిష్ట 'టాలీ మార్కుల' పద్ధతికి స్వస్తి పలికి.. జర్మనీకి చెందిన బవేరియన్ విధానాన్ని స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి ఈ ప్రయోగం చేశారు. నాటి సెన్సస్ అధిపతి మీర్జా మెహదీ ఖాన్ నేతృత్వంలో సాగిన ఈ వినూత్న ప్రక్రియ ఇప్పటికీ దేశ చరిత్రలో ప్రత్యేకంగానే నిలిచింది.ఆధునిక సాంకేతికత, కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు అందుబాటులోకి రాకముందు.. అదీ నూట ఇరవై ఏళ్లకు పైగా సుదీర్ఘ కాలం క్రితమే హైదరాబాద్ సంస్థానంలో అత్యంత పారదర్శకమైన, వేగవంతమైన పద్ధతిలో జనాభా గణన జరిగిందన్న విషయం మీకు తెలుసా? 1901లో నిజాం పరిపాలన సాగుతున్న కాలంలో.. అప్పటి జనాభా లెక్కల అధికారులు కేవలం రంగు రంగుల కాగితపు స్లిప్పులు, ప్రత్యేక శారీరక, సామాజిక గుర్తులను ఉపయోగించి సమగ్ర జనాభాను లెక్కించారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో జరిగిన రెండో జనాభా గణనలో ప్రవేశపెట్టిన ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన పలు ఆసక్తికరమైన చారిత్రాత్మక విశేషాలు ఆర్కైవ్స్ రికార్డుల ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం.నిజాం రాజ్యంలో.. ముఖ్యంగా 1891 సమయంలో మొదటిసారి జనాభా గణన నిర్వహించినప్పుడు.. వ్యక్తుల వివరాలను నమోదు చేయడానికి కాగితాలను వాడేవారు. ముఖ్యంగా ఇందుకోసం ఆ కాగితాలపై గీతలు గీయడం అనే సాంప్రదాయ పద్ధతిని వాడేవారు. అయితే ఈ ప్రక్రియ చాలా సమయం తీసుకోవడమే కాకుండా, శ్రమతో కూడుకున్నదిగా, తప్పులు దొర్లడానికి ఆస్కారం ఉన్నదిగా ఉండేది. దీంతో నాటి ప్రముఖ గణాంక నిపుణులు ఈ పాత పద్ధతి పట్ల పెదవి విరిచారు. దీనిని అధిగమించడానికి హైదరాబాద్ సెన్సస్ ఆపరేషన్స్ అధిపతిగా ఉన్న 'మీర్జా మెహదీ ఖాన్' సరికొత్త ఆలోచన చేశారు. 1871లో జర్మనీలోని 'బవేరియన్ జనాభా గణన'లో విజయవంతంగా ఉపయోగించిన కాగితపు స్లిప్పుల విధానాన్ని ఆయన అధ్యయనం చేశారు. ఆ విదేశీ పద్ధతిని భారతదేశ పరిస్థితులకు, స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి.. మరింత సులభతరంగా మార్పులు చేసి 1901 జనాభా లెక్కింపులో ప్రవేశ పెట్టారుఈ సరికొత్త విధానంలో భాగంగా గణన అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి నివాసితుల మతం ఆధారంగా వేర్వేరు రంగుల కాగితపు స్లిప్పులను పంపిణీ చేసేవారు. హిందువులను లెక్కించేందుకు గోధుమ రంగు స్లిప్పులు, ముస్లింలను గుర్తించేందుకు ఆకు పచ్చ రంగు స్లిప్పులను, క్రైస్తవుల కోసం గులాబీ రంగు స్లిప్పులను, జైనుల జనాభాను లెక్కించేందుకు నీలం రంగు స్లిప్పులను ఉపయోగించారు. ఇతర మతాలు, విశ్వాసాల వారి కోసం తెలుపు రంగు స్లిప్పులను కేటాయించారు.కేవలం మతాన్నే కాకుండా సదరు వ్యక్తి లింగం, వైవాహిక స్థితిని కూడా సులభంగా తెలుసుకునేందుకు ఈ స్లిప్పులపై ప్రత్యేక రేఖాచిత్రాలు, ముద్రణ గుర్తులను ముద్రించారు. పురుషులు, మహిళలు, అవివాహితులు, వివాహితులు, వితంతువులను గుర్తించడానికి వేర్వేరు మార్కింగ్‌లు ఉండేవి. సమాచారం సేకరించిన అనంతరం, ఆ స్లిప్పులను వివిధ రంగులు, చిహ్నాల వారీగా వేరు చేసి లెక్కించేవారు. దీనివల్ల సంస్థానంలోని జనాభా మిశ్రమం, స్త్రీ-పురుష నిష్పత్తి లాంటి కీలక గణాంకాలు చాలా ఖచ్చితంగా వెల్లడి అయ్యాయి.మీర్జా మెహదీ ఖాన్ తన అధికారిక నివేదిక 'సెన్సస్ ఆఫ్ ఇండియా 1901 (వాల్యూమ్ చీఏఏ - హైదరాబాద్)' లో పేర్కొన్నట్లుగా.. ఈ మోడిఫైడ్ బవేరియన్ విధానం హైదరాబాద్‌లో అద్భుత ఫలితాలను ఇచ్చింది. పాత పద్ధతితో పోలిస్తే ఈ రంగుల కాగితాల లెక్కింపు వల్ల సమయం, శ్రమ, ప్రభుత్వ ధనం భారీగా ఆదా అయ్యాయి. అత్యంత ఖచ్చితమైన సమాచారాన్ని తక్కువ ఖర్చుతో క్రోడీకరించడంలో నిజాం రాచరిక రాష్ట్రం సాధించిన ఈ ప్రయోగం నాటి భారతదేశ జనాభా గణన చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోయింది.

# ట్రెండింగ్ లో సైకిల్ ప్రెసిడెంట్

తిరువనంతపురం జూన్ 23, (

సాధారణంగా చిన్న పదవి దక్కినా ప్రజాప్రతినిధులు లగ్జరీ కార్లు, ప్రొటోకాల్స్ కోసం పాకులాడుతుంటారు. కానీ కేరళలో ఒక స్థానిక సంస్థల నేత అధికారుల అహంకారానికి, ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా అత్యంత సాదాసీదాగా నిరసన తెలిపి వార్తల్లో నిలిచారు. కొల్లాం జిల్లాలోని ఆదిచ్చనల్లూర్ గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్, సీపీఐ నాయకుడు జినోజీ ఎడ్వర్డ్.. ఒక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఏకంగా 30 కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ వెళ్లారు. పంచాయతీ సెక్రటరీ ఆయనకు అధికారిక వాహనాన్ని నిరాకరించడమే ఇందుకు కారణం. అధికారుల తీరుపై ధిక్కార స్వరం వినిపిస్తూ.. సైకిల్ పైనే ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన్ను చూసి అక్కడి వారు ఆశ్చర్యపోయారు.ఈ వినూత్న నిరసన వెనుక ఓ పెద్ద కథే ఉంది. జినోజీ ఎడ్వర్డ్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు పరిధిలో ఒక తారు మిక్సింగ్ ప్లాంట్ నడుస్తోంది. దీనివల్ల స్థానికులకు ఇబ్బందులు తలెత్తుతుండటంతో ప్రెసిడెంట్‌తో పాటు మరో 21 మంది ఎన్నికైన బోర్డు సభ్యులు సదరు ప్లాంట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. దీంతో ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ పంచాయతీ తరపున సదరు కంపెనీకి 'స్టాప్ మెమో' జారీ చేయాల్సిందిగా పంచాయతీ సెక్రటరీ ఫ్లోసీ లాస్‌ను బోర్డు ఆదేశించింది. అయితే ఈ వ్యవహారంలో ప్రజాప్రతినిధుల నిర్ణయం నచ్చని సెక్రటరీ.. తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అధికారిక కారును నిరాకరించారని ప్రెసిడెంట్ జినోజీ ఆరోపించారు.ఫోర్ట్ కొల్లాం చర్చి వేదికగా కేరళ రాష్ట్ర మంత్రి బిందు మిశ్రా, కొల్లాం మేయర్ ఏకే హఫీజ్ ముఖ్య అతిథులుగా ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి పంచాయతీ ప్రెసిడెంట్ హోదాలో జినోజీ వెళ్లాల్సి ఉంది. అయితే ఇది అధికారిక కార్యక్రమం కాదంటూ సెక్రటరీ కారు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో వెనక్కి తగ్గని జినోజీ.. తన సైకిల్‌ను బయటకు తీశారు. ఆదిచ్చనల్లూర్ నుండి కొల్లాం వరకు సుమారు 15 కిలో మీటర్లు సైకిల్ తొక్కుకుంటూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం కార్యక్రమం ముగిశాక మళ్లీ అంతే దూరం సైకిల్‌పైనే వెనక్కి వెళ్లారు.

మంత్రికి ఫిర్యాదు.. చర్యలకు డిమాండ్!

కార్యక్రమ వేదికపైనే ఉన్న రాష్ట్ర మంత్రి బిందు కృష్ణకు జినోజీ ఎడ్వర్డ్ ఈ ఉదంతంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రజాప్రతినిధులను కించపరుస్తున్న పంచాయతీ సెక్రటరీ ఫ్లోసీ లాస్‌పై తక్షణమే శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సెక్రటరీ స్పందన ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ.. కేరళలో ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి మధ్య ఉన్న అంతర్గత ఈగోల పోరును ఈ ఘటన మరోసారి బహిర్గతం చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ 'సైకిల్ ప్రెసిడెంట్' ఫోటోలు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# కూటమిలో 'మెగా' చేరికల మాస్టర్ ప్లాన్?

విజయవాడ, జూన్ 23, (

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన ఖాయమనే సంకేతాలు ఢిల్లీ సర్కిల్స్ నుండి బలంగా వస్తుండటంతో.. కూటమి పార్టీలు ఇప్పటి నుంచే ఒక పక్కా ప్లాన్ ప్రకారం అడుగులు వేస్తున్నాయి. భవిష్యత్తులో పెరగబోయే సీట్ల సర్దుబాటు, ఏ ఏ స్థానాలు ఏ ఏ పార్టీలకు దక్కవచ్చనే ముందస్తు అంచనాలతో.. అత్యంత సెలెక్టివ్‌గా, క్షేత్రస్థాయిలో గెలుపు గుర్రాలైన నేతలను మాత్రమే కూటమిలోకి చేర్చుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 14 మంది సీనియర్ సభ్యులతో జాయినింగ్స్ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు భావిస్తున్నారు. ఈ కమిటీ కేవలం సాధారణ చేరికల కోసం వేసింది కాదని.. పునర్విభజన తర్వాత జనసేన బలంగా పోటీ చేయగల స్థానాలను, అక్కడ ఎదురులేని లీడర్లను ముందే గుర్తించి రిజర్వ్ చేసుకోవడానికేనని క్లియర్ అవుతోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగినప్పుడు తమ్ముళ్ల మధ్య గానీ, కూటమి భాగస్వాముల మధ్య గానీ ఎలాంటి ఈగో క్లాషెస్ రాకుండా, క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను మాత్రమే ఫిల్టర్ చేసి పార్టీలోకి ఆహ్వానించే గురుతర బాధ్యతను పవన్ ఈ కమిటీకి అప్పగించారు.ఈ విడత కూటమి చేరికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. మహిళా నేతలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలోను, ఇటీవలి కాలంలోనూ ప్రతిపక్ష నేతలు మహిళా ప్రజాప్రతినిధులపై, హోంమంత్రి అనిత వంటి వారిపై చేసిన వ్యక్తిత్వ హనన వ్యాఖ్యల పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళా లోకంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ కారణంగాచదువుకున్న, క్లీన్ ఇమేజ్ ఉండి, సమాజంలో గుర్తింపు ఉన్న మహిళా లీడర్లను, విద్యావంతులను పెద్ద ఎత్తున కూటమి వైపు ఆకర్షించడం ద్వారా మహిళా ఓట్ బ్యాంక్‌ను శాశ్వతంగా తమ వైపు తిప్పుకోవాలని చంద్రబాబు-పవన్-బీజేపీ త్రయం వ్యూహం రచిస్తోంది.వైఎస్సార్‌సీపీ నుండి బయటకు రావాలని చూస్తున్న కీలక మహిళా నేతలకు, సీనియర్ నేతల కుటుంబసభ్యులకు, సామాజికవేత్తలకు ఈ చేరికల కమిటీ ఒక రెడ్ కార్పెట్ కానుంది. భవిష్యత్తులో సీట్లు పెరిగినప్పుడు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు స్ఫూర్తిని కూడా పరిగణనలోకి తీసుకుని, మహిళలకు మెరుగైన స్థానాలు కేటాయించవచ్చనే భరోసాను కూటమి ఇస్తోంది. ఓ వైపు సూపర్ సిక్స్ పథకాలతో మహిళల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు రాజకీయంగానూ వారికి పెద్దపీట వేయడం ద్వారా వైఎస్సార్‌సీపీని డిఫెన్స్‌లో పడేయాలనేది పక్కా స్కెచ్. నియోజకవర్గాల పునర్విభజన లెక్కలు.. పవన్ కల్యాణ్ స్పెషల్ కమిటీ డైరెక్షన్ చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో మహిళా శకం , సరికొత్త పొలిటికల్ ఈక్వేషన్స్ మొదలుకాబోతున్నాయని అనుకోవచ్చు.

# బీజేపీ నేతలకు ఏమైంది

హైదరాబాద్, జూన్ 23,

ఒక్క విమర్శకు సరైన సమాధానం లభించడం లేదు. కనీసం ఆత్మరక్షణకు కూడా పాల్పడే అవకాశం కూడా కనిపించడం లేదు. అంత వీక్ అయిపోయారా.. గట్టిగా వాయిస్ కూడా వినిపించలేకపోతున్నారా.. ఇలా ఎందుకు ఉండిపోతున్నారు.. ఇలా ఎందుకు అయిపోతున్నారు.. ఇదిగో ఇలానే సాగుతోంది నంలో ఒక టాక్ బలంగా నడుస్తోంది. దక్షిణాదిన బీజేపీకి వ్యూహం లేదు హవా లేదని అంటున్నారు. 10 మందిలో ఆరు ఏడుగురు ఇదే చెప్తారు. కర్ణాటకలో తప్పితే బీజేపీ ఎక్కడ బలంగా లేదు. కర్నాటకలో వచ్చిన అధికారం నిలుపుకోవడం లేదు. తమిళనాడులో బీజేపీకి మొదటి నుంచి వ్యతిరేకత ఉంది. కానీ అన్నామలై వచ్చాక ఆ ముద్రను చెరిపేసి కొంత వరకూ సక్సెస్ అయ్యారు. చివరకు ఆయనే బీజేపీ నుంచి వెళ్లిపోవడంతో అక్కడా వ్యూహం బెడిసికొట్టింది..ఇక ఏపీలో సొంతంగా బలపడే వ్యూహమే అక్కడ లేదు. టీడీపీతో కలిసే పోటీచేస్తు గెలుస్తున్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ వ్యతిరేకత బలపడింది. రాజ్యసభలో మద్దతు కోసం జగన్ ను చేరదీసి పొందారని జనంలో భావన ఉంది. బీజేపీ కి ఆంధ్రాలో బలం లేకపోగా వ్యూహం కూడా లేకపోయింది.కేరళలో బీజేపీ వ్యూహం సక్సెస్ అయ్యింది. రాజీవ్ చంద్రశేఖర్ లాంటి నాయకుడిని బీజేపీ ఎంపిక చేయడం కమలం పార్టీకి బలంగా మారింది. తెలంగాణలో ఏర్పడిన దాంట్లో కూడా బీజేపీకి వాటా ఉందని సుష్మ స్వరాజ్ చెప్పడం.. తెలంగాణ ప్రజలు ఆదరించడం జరిగింది. తెలంగాణలో దీనివల్ల ఒరిగిందేమీ లేదు. కేవలం మోడీ మీద అభిమానంతో పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు తెచ్చుకుంది. బండి సంజయ్ హయాంలోనే బీజేపీ తెలంగాణలో బలపడింది.. అనేక సీట్లు గెలిచింది కూడా. బండి సంజయ్ పాదయాత్ర ఆపించేసి బీజేపీ తప్పు చేసింది. అది కంటిన్యూ చేసి ఉంటే బీజేపీ బలపడేది. కానీ బండి సంజయ్ ను పక్కనపెట్టి తెలంగాణలో బీజేపీ మంచి అవకాశం కోల్పోయింది.బిజెపి నాయకుల గురించి తెలంగాణలో చర్చ.2024 ఎన్నికల్లో బిజెపితెలంగాణలో సత్తా చాటింది. ఏకంగా 8 స్థానాలు గెలుచుకుంది. ఈ స్థాయిలో స్థానాలు సాధించి.. రెండు సెంట్రల్ మినిస్టర్ పోస్టులు అందుకొని.. తిరుగులేని స్థితిలో ఉండాల్సిన కమలం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఇలా ఇబ్బంది పడుతూ ఉండడం ఆవేదన కలిగిస్తోంది.. ముఖ్యంగా ఇటీవల కాలంలో మెట్రో లోన్ కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన ప్రశ్నలకు ఇంతవరకు కిషన్ రెడ్డి నుంచి సరైన స్థాయిలో సమాధానం లభించలేదు. మెట్రో కు సంబంధించి రుణం మంజూరు కాకపోవడానికి కిషన్ రెడ్డి నే కారణమని రేవంత్ ఆరోపిస్తున్నారు. ఇటీవల అనేక సందర్భాలలో రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి మీద విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి ఏదో ఊకదంపుడు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి.. అలా మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. అంతేతప్ప తెలంగాణ ముఖ్యమంత్రి విమర్శలకు గట్టిగా కౌంటర్ ఇవ్వలేకపోయారు.కిషన్ రెడ్డి మీద విమర్శలు వస్తే ఆయన మాత్రమే సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి.. కనీసం మిగతా ఎంపీలు గాని.. ఇతర నాయకులు గాని కిషన్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి తీరును విమర్శించలేదు. బిజెపి పార్టీ సోషల్ మీడియా కూడా అదే నిర్లక్ష్యంతో ఉంది. కనీసం వివరాలతో.. గణాంకాలతో కౌంటర్ ఇవ్వలేదు. బిజెపి నేతలు ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. 8 మంది ఎంపీలు ఉండి కనీసం.. గట్టిగా కౌంటర్ కూడా ఇవ్వలేరా అంటూ ప్రశ్నిస్తున్నారు.తెలంగాణ బిజెపి నేతల వ్యవహార శైలి ఎవరికి వారు అన్నట్టుగానే ఉంది. గతంలో బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేది కాదు. ఆయనను మార్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పరిస్థితి దారుణంగా మారిపోయింది. నేతలు ఎవరికి వారుగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ఆరోపణ వచ్చినప్పుడు లేదా విమర్శలు ఎదురైనప్పుడు సమిష్టిగా వాటికి కౌంటర్ ఇవ్వడం లేదు.. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రచారం చేయడంలో ఇక్కడి నాయకులు విఫలమయ్యారు అని చెప్పుకోవచ్చు.. అందువల్లే రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.బండి సంజయ్ కొడుకు ఎపిసోడ్ లో కూడా బిజెపి నేతలు పెద్దగా స్పందించింది లేదు. పైగా కొంతమంది నాయకులు మీడియాకు లీకులు ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. దీనికి తోడు రేవంత్ రెడ్డి పదే పదే కిషన్ రెడ్డిని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితికి బినామీ లాగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నకు తెలివిగా సమాధానం చెప్పడంలో కిషన్ రెడ్డి విఫలమవుతున్నారు.. అందువల్లే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి స్థాయి రోజురోజుకు పడిపోతుంది. ఈటెల రాజేందర్ పెద్దగా కనిపించడం లేదు. డీకే అరుణ సైలెంట్ గా ఉండిపోయారు. బండి సంజయ్ కేవలం కరీంనగర్ పార్లమెంటు స్థానానికి మాత్రమే పరిమితమయ్యారు.. కిషన్ రెడ్డి అప్పుడప్పుడు తన మీద విమర్శలు వచ్చినప్పుడు విలేకరుల సమావేశం పెడుతూ వెళ్ళిపోతున్నారు. ధర్మపురి అరవింద్.. రఘునందన్ రావు.. ఇలా ఎవరి బౌండరీలో వారు ఉన్నారు. అందువల్లే రేవంత్ రెడ్డి తెలంగాణలో బిజెపిని చెడుగుడు ఆడుకుంటున్నారు.

# రూ.1656 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు

హైదరాబాద్, జూన్ 23, (

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రూ.1656 కోట్లతో బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు ప్రతిపాదించిన ప్రతిష్టాత్మక ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు ప్రభుత్వం కొత్తగా మరో రోడ్డును అనుసంధానం చేయనుంది. మెహిదీపట్నంలోని నానల్‌నగర్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ రోడ్డు నంబర్ 82 వరకు రక్షణ శాఖ భూముల అంచు మీదుగా కిలోమీటర్ పొడవైన నూతన రహదారిని హెచ్ఎండీఏ డిజైన్ చేస్తోంది. దీనివల్ల ఔటర్ రింగ్ రోడ్డు, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేల మధ్య ప్రయాణం మరింత సులభతరం కానుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త వ్యూహాత్మక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న రోజువారీ ట్రాఫిక్ చిక్కులకు శాశ్వత చెక్ పెట్టడంతో పాటు నగరం నడిబొడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయానికి వేగంగా చేరుకునేందుకు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ కీలక చర్యలు చేపట్టింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఉన్న పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఫిలింనగర్, టీహబ్ మీదుగా గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్‌కు అదనంగా మరో సరికొత్త రోడ్డును అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టును దాదాపు రూ.1,656 కోట్ల భారీ వ్యయంతో చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కారిడార్ ప్రయాణం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుంచి ప్రారంభమై ఫిలింనగర్, జడ్జీస్ కాలనీ, దుర్గంచెరువు, టీహబ్, శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేయనున్నారు. దాదాపు 9 కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా సాగే ఈ భారీ ఎలివేటెడ్ కారిడార్ ద్వారా నగరంలోకి వచ్చేవారు, వెళ్లేవారు ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ రహదారిపై వాహనాల రాకపోకల సౌకర్యార్థం రోడ్డు నెం.82 , నార్నె రోడ్డు, రోడ్డు నెం.52, ఐటీసీ కోహినూర్ రోడ్డు, టీహబ్ జంక్షన్, ఔరో రియాల్టీ జంక్షన్ల వద్ద అత్యాధునిక ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. అయితే, ఈ కారిడార్ వల్ల కలిగే రవాణా ప్రయోజనాలను మరింత పెంచేందుకు హెచ్ఎండీఏ అధికారులు డిజైన్‌లో ఒక మార్పును తీసుకొచ్చారు. ప్రస్తుతం మెహిదీపట్నం పరిధిలోని నానల్‌నగర్ జంక్షన్ మూడు వైపుల దారులతో కూడి ఉంది. ఈ ప్రాంతంలో కొత్తగా ఉత్తరం వైపు ఒక సరికొత్త రోడ్డును ప్రతిపాదించడం ద్వారా నానల్‌నగర్‌ను నలువైపులా అనుసంధానించే అంతర్జాతీయ స్థాయి జంక్షన్‌గా మార్చనున్నారు. కేవలం ఒక కిలోమీటర్ పొడవు మాత్రమే ఉండే ఈ నూతన లింక్ రోడ్డును, రక్షణ శాఖకు చెందిన భూముల అంచు మార్గం గుండా నేరుగా ఫిలింనగర్ రోడ్డు నంబర్ 82 వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్‌కు కనెక్ట్ చేసేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ సరికొత్త కనెక్టివిటీ అందుబాటులోకి వస్తే.. శిల్పా లేఅవుట్, ఐటీ కారిడార్ వైపు నుంచి వచ్చే వాహనదారులు మెహిదీపట్నం, టోలిచౌకి వైపు వెళ్లాలనుకుంటే ఫిలింనగర్ రోడ్డు నంబర్ 82 వద్ద సులభంగా ఎగ్జిట్ కావచ్చు. అదేవిధంగా.. మెహిదీపట్నం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా శిల్పా లేఅవుట్ ఎలివేటెడ్ కారిడార్‌పైకి చేరుకోవడానికి ప్రత్యేకంగా ఒక ర్యాంప్‌ను నిర్మిస్తారు. ఈ విధంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వల్ల వాహనదారులు తమ అవసరాన్ని బట్టి గచ్చిబౌలి శిల్పాలేఅవుట్ వైపు, మెహదీపట్నం వైపు లేదా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ వైపు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు. ఈ ప్రతిపాదిత మార్గంపై ప్రస్తుతం పూర్తిస్థాయి భూసార, మౌలిక సర్వేలు జరుగుతున్నాయని ఇవి ముగిసిన వెంటనే డీపీఆర్‌ను ప్రభుత్వం ముందుంచనున్నట్లు హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# మెట్రో కష్టాలు ఇంతింతకాదయా

హైదరాబాద్, జూన్ 23,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయంలో ఆర్భాటంగా ప్రకటనలు చేస్తూ, తర్వాత కేంద్రం అడ్డుపడుతోందని ఆరోపిస్తున్నారు. ఇది రాజకీయ డైవర్షన్‌గా మారిందని విమర్శలు వస్తున్నాయి. అయితే వాస్తవాలు, ఆర్థిక సవాళ్లు, కేంద్ర?రాష్ట్ర సంబంధాలను పరిశీలిస్తే ఈ విషయం మరింత సంక్లిష్టంగా కనిపిస్తుందిహైదరాబాద్ మెట్రో ఫేజ్?1ను ఎల్అండ్‌టీ నిర్వహిస్తోంది. ఇది నష్టాల్లో ఉండటం, ఆర్థిక భారం కారణంగా లీజ్ వదులుకోవాలని నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం దీనిని స్వాధీనం చేసుకుని, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా 100 శాతం ఈక్విటీని సొంతం చేసుకుంది. ఇందుకు సుమారు రూ.1,461 కోట్లు ఖర్చు అయింది. ఎల్అండ్‌టీకి చెల్లించాల్సిన బకాయిలు, రుణాలు క్లియర్ చేయడం ఈ టేకోవర్‌కు ముఖ్య కారణం. ఇది ఫేజ్?2 విస్తరణకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎవరూ సూచించకుండానే టేకోవర్ చేశారని, రాజకీయ నేపథ్యం ఉందని విమర్శలు ఉన్నాయి. రూ.13,600 కోట్ల వరకు ఉన్న రుణాలు, ఇవి ఇంతకు ముందు బ్యాంకుల నుంచి 8.25% వడ్డీకి తీసుకున్నవి. ప్రభుత్వం ఇప్పుడు ఐఆర్ఎఫ్‌సీ (ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్) ద్వారా రీఫైనాన్సింగ్ చేయాలని చూస్తోంది. దీనిలో 4% వడ్డీకి జపాన్ నుంచి నిధులు వచ్చే అవకాశం ఉంది. కేంద్రం ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనల ప్రకారం రుణం తీసుకోవాలని సూచిస్తోంది. ఇలా చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా దెబ్బతింటుంది. ఉద్యోగుల జీతాలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కొరత ఏర్పడవచ్చు. రాష్ట్ర హామీతో రుణం తీసుకుంటే అది రాష్ట్ర బడ్జెట్‌పై భారం అవుతుంది. ఇది టేకోవర్‌ను ఆర్థికంగా సవాలుగా మార్చింది. మెట్రో ఫేజ్?2 (సుమారు 123 కి.మీ.,రూ.38,595 కోట్లు) కోసం రేవంత్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు, ఆమోదాలు కోరుతున్నారు. ఇంతకు ముందు 50:50 భాగస్వామ్యంగా ఒప్పందం జరిగిందని చెబుతున్నారు. కానీ యూనియన్ మినిస్టర్ గిరి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని




ఆరోపిస్తున్నారు. ఫేజ్?2కు నిధులు తీసుకురావడం ద్వారా టేకోవర్ బకాయిలు చెల్లించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. కిషన్ రెడ్డి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదు, ఆర్థిక బాధ్యతలు తీసుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. వాదనలు వస్తున్నాయి. ఇది కేంద్ర?రాష్ట్ర రాజకీయాల్లో భాగమైంది. మెట్రో ఫేజ్?2 విస్తరణ ట్రాఫిక్ సమస్యలను తగ్గించవచ్చు. అయితే ఆర్థిక భారం, రుణాలు, కేంద్ర నిబంధనలు ఇది సులభం కాదని చూపిస్తున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టేకోవర్‌ను గొప్ప విజయంగా చిత్రించి, తర్వాత కేంద్రం మీద బాధ్యత వేయడం రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. అదే సమయంలో కిషన్‌రెడ్డి, కేంద్రం వైపు నుంచి రాష్ట్రం నిబంధనలు పాటించాలని, ఆర్థిక బాధ్యత తీసుకోవాలని ఒత్తిడి చేయడం సహజం. ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్రాలు కలిసి చేయాల్సినది. రాజకీయ ఆరోపణలు, డైవర్షన్‌లు పక్కన పెట్టి, ఆర్థిక వాస్తవాలు, ప్రజా ప్రయోజనం ఆధారంగా ముందుకు సాగాలి. హైదరాబాద్ వంటి నగరానికి మెట్రో విస్తరణ అవసరం ఉంది, కానీ అది రాష్ట్ర ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా జరగాలి. ఇలాంటి పెద్ద ప్రాజెక్టుల్లో రాజకీయాలు అనివార్యం. కానీ ప్రజలు ఫలితాలు చూడాలని కోరుకుంటారు. మెట్రో విస్తరణ, మెరుగైన రవాణా. రెండు పక్షాలు సహకరించి, సమస్యలను పరిష్కరించుకోవాలి. అప్పుడే ఈ టేకోవర్ నిజమైన అభివృద్ధికి దారితీస్తుంది.

# అంతరాష్ట్ర బదిలీలకు గ్రీన్ సిగ్నల్...

హైదరాబాద్, జూన్ 23

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఏపీలో పనిచేస్తున్న 891 మంది ఉద్యోగులు తెలంగాణకు శాశ్వత బదిలీ కోరుతూ సుముఖత వ్యక్తం చేయగా, వారి జాబితాను ఏపీ ప్రభుత్వం తెలంగాణకు పంపించింది. ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపితే దాదాపు 12 ఏళ్లుగా కొనసాగుతున్న ఉద్యోగుల సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. ఇదే సమయంలో రాష్ట్రస్థాయి కార్యాలయాల ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పనిదినాల విధానాన్ని మరో ఏడాది పొడిగిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీల ప్రక్రియ మళ్లీ తెరపైకి వచ్చింది. రెండు రాష్ట్రాల విభజన తర్వాత విభజన చట్టం ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఏపీలో పని చేస్తున్న 891 మంది ఉద్యోగులు తెలంగాణకు శాశ్వత ప్రాతిపదికన వెళ్లేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏపీలో పని చేస్తున్న 891 మంది ఉద్యోగుల జాబితాను ఏపీ ప్రభుత్వం తాజాగా తెలంగాణకు పంపింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏపీ సీఎస్ లేఖ రాశారు. తదుపరి చర్యలు తీసుకునేందుకు ఈ జాబితాను త్వరగా పరిశీలించి, అభిప్రాయాన్ని, అంగీకారం తెలియజేయాలని అందులో తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ఉద్యోగుల శాశ్వత బదిలీల ప్రక్రియ సుఖాంతం అవుతుంది. గతంలో ఏపీ నుంచి తెలంగాణకు వెళ్లడానికి మొత్తం 1943 మంది ఆప్షన్‌ను ఎంచుకున్నారు. ఇందులో ప్రస్తుతం 891మంది ఉద్యోగులు ఏపీ నుంచి తెలంగాణకు వెళ్లడానికి సిద్ధమయ్యారు. కాగా 2014, జూన్ 2న తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఏపీ, తెలంగాణకు ఉద్యోగుల్ని విభజించిన సంగతి తెలిసిందే. ఈ కేటాయింపుల్లో తెలంగాణ జిల్లాలకు చెందినవారు కొందరు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. దీంతో 2014 నుంచి వారు అక్కడే కొనసాగాల్సిన పరిస్థితి వచ్చింది. పండుగలు, కుటుంబ అకేషన్స్, సెలవులు వంటి సందర్భాల్లో ఇంటికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, తమను సొంత రాష్ట్రంలో పని చేసే అవకాశం కల్పించాలని అప్పటి నుంచి ఈ ఉద్యోగులంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇందులో కొంతమంది ఉద్యోగులు ప్రతి వారం శుక్రవారం సాయంత్రం ఏపీ నుంచి తెలంగాణకు వచ్చి.. మళ్లీ సోమవారం ఉదయం ఏపీకి చేరుకుంటున్నారు. గత 12 ఏళ్లుగా ఈ సమస్య ఇలాగే కొనసాగుతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ కీలక ముందడుగు వేసింది. దీనితోపాటు ఏపీ సర్కార్ మరో కీలక ప్రకటన కూడా చేసింది. రాష్ట్రస్థాయి కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు వారంలో 5 రోజుల పనిదినాలను మరో ఏడాది పాటూ పొడిగిస్తున్నట్లు తన ప్రకటనలో వెల్లడించింది. ఉద్యోగుల శాశ్వత బదిలీకి తెలంగాణ సర్కార్ కూడా గ్రీన్‌సిగ్నల్ వస్తే ఈ సమస్య పరిష్కారమవుతుంది. అలాగే విభజన సమయంలో ఏపీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా కొందరు తెలంగాణలో ఉండిపోయారు. వీళ్లు కూడా మమ్మల్ని ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత బదిలీ చేయమని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ అభ్యర్ధనను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. ఈ రెండు నిర్ణయాలపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి..!

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న కవిత

హైదరాబాద్, జూన్ 23

నీ బలం , సామర్థ్యం ఎంతో తెలియాలంటే నీ ప్రత్యర్థిని బట్టే తెలుస్తుంది. అంటే నీవు ఎంచుకునే ప్రత్యర్థిని బట్టే నీ స్థాయి ఖరారవుతుంది. రాజకీయాల్లో ఇది వంద శాతం నిజం. తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయం చేస్తున్న కల్వకుంట్ల కవిత ఉద్యమకారిణి తరహా రాజకీయ నేత అయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఇక్కడే బెడిసికొట్టాయి. తెలంగాణలో కనీస ఉనికి లేని జనసేన పార్టీని ఆమె ప్రత్యర్థిగా ఎంచుకున్నారు. రోజూ పవన్ పై విమర్శలు చేస్తూ.. అదే రాజకీయంగా గడిపేస్తున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా మేథోమథనం జరిపి.. తన సరికొత్త పార్టీ స్ట్రాటజీని, భవిష్యత్తు యాక్షన్ ప్లాన్‌ను, ప్రజల్లోకి వెళ్లే వినూత్న లైన్‌ను ఆమె సిద్ధం చేసుకున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ప్రచారమే జరిగింది. కానీ, ఆ కాన్సెప్టులను, పీకే ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను ఆమె ఎంతవరకు ఒంటబట్టించుకున్నారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. పీకే మార్క్ పాజిటివ్ పాలిటిక్స్ ను పక్కనబెట్టి, ఆమె ఎంచుకున్న సరికొత్త పొలిటికల్ లైన్ చూసి సొంత పార్టీ శ్రేణులే ముక్కున వేలేసుకుంటున్నాయి.



తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంట్‌ను రగిల్చాలన్నా, రాజకీయంగా మైలేజ్ సాధించాలన్నా ఇప్పటికీ నారా చంద్రబాబు నాయుడును టార్గెట్ చేయడం ఒక సంప్రదాయ ఆయుధంగా వస్తోంది. చంద్రబాబును బూచిగా చూపిస్తే తెలంగాణ సమాజంలో కొంతవరకు పొలిటికల్ అడ్వాంటేజ్ పొందే అవకాశం ఉండేది. కానీ కవిత మాత్రం ఊహించని విధంగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసుకుని తన విమర్శల పదును పెంచారు. తెలంగాణకు, ఇక్కడి రాజకీయ సమీకరణాలకు పెద్దగా సంబంధం లేని పవన్ కల్యాణ్ చుట్టూ కవిత రాజకీయం తిప్పడం వెనుక ఏ రకమైన వ్యూహం ఉందో ఎవరికీ అర్థం కావడం లేదు. పవన్ కల్యాణ్‌పై పోరాటం చేయడం వల్ల కవితకు రాజకీయంగా కలిసి వచ్చే శక్తులు గానీ, సామాజిక వర్గాలు గానీ లేవు. పవన్ కల్యాణ్ ఎక్కడో అన్న మాటలను పట్టుకుని, వాటిని తెలంగాణకు ఆపాదించి, ఇక్కడి ప్రజలను భావోద్వేగాల వైపు రెచ్చగొట్టాలని ఆమె చూస్తున్నారు. దీని ద్వారా తన వ్యక్తిగత బలాన్ని, ఉనికిని పెంచుకోవచ్చని భావిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఆమెకు లభిస్తున్న మద్దతు శూన్యం. పవన్‌ను వ్యతిరేకించడం ద్వారా తెలంగాణలో ఎలాంటి పొలిటికల్ డివిడెండ్స్ రావనే కనీస లాజిక్‌ను కవిత మిస్ అవుతున్నారణ. గతంలో లాగా ఆంధ్రా వర్సెస్ తెలంగాణ అనే అరిగిపోయిన ప్రాంతీయ సెంటిమెంట్ ఆయుధం ఇప్పుడు తెలంగాణ సమాజంలో పెద్దగా పనిచేయడం లేదు. ముఖ్యంగా జెన్-జీ, యువత అభివృద్ధి, ఉపాధిని కోరుకుంటున్నారు తప్ప ఇలాంటి కృత్రిమ వివాదాలను పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ప్రస్తుతం ఉనికిలోనే లేని, క్షేత్రస్థాయిలో తమకు శత్రువే కాని పవన్ కల్యాణ్‌ను ఒక పెద్ద విలన్‌గా చిత్రీకరించి, ఆయనపై కవిత చేస్తున్న ఈ శైలి పోరాటం చాలా మందికి అపరిపక్వంగా, తెలివితక్కువతనంగా కనిపిస్తోంది. లేని శత్రువును సృష్టించుకుని యుద్ధం చేయడం వల్ల సమయం, శ్రమ వృథా అవ్వడమే తప్ప ఎలాంటి లాభం ఉండదు. ప్రశాంత్ కిషోర్ లాంటి వ్యూహకర్త ఖచ్చితంగా ఇలాంటి బలహీనమైన, కాలం చెల్లిన వ్యూహాలను కవితకు రికమండ్ చేసి ఉండరనేది స్పష్టమైన వాస్తవం. పీకే ఇచ్చిన గైడెన్స్‌ను పక్కనబెట్టి, సొంత ఆలోచనలతో పవన్ కల్యాణ్‌పై అనవసర యుద్ధానికి దిగడం కవితకు సెల్ఫ్ గోల్ లాగా మారుతోంది. ఇకనైనా ఈ లేని శత్రువుల చుట్టూ తిరిగే రాజకీయాన్ని పక్కనబెట్టి.. తెలంగాణ క్షేత్రస్థాయి ప్రజా సమస్యలపై, ఇక్కడి అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిర్మాణాత్మకంగా పోరాడితేనే కవితకు పొలిటికల్ మైలేజ్ దక్కుతుంది. లేకపోతే జనసేన పార్టీ వర్సెస్ టీఆర్ఎస్ అన్నట్లుగా ఉనికి లేని రాజకీయం చేసుకోవాల్సి వస్తుంది.

# రియల్ ఎస్టేట్ మార్కెట్ కు మళ్లీ రెక్కలు!

హైదరాబాద్, జూన్ 23 (

హైదరాబాద్ మహానగర శివార్లలోని పర్యావరణ పరిరక్షణ జోన్ అయిన జీవో 111 పరిధిలోని 84 గ్రామాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లో ఈ ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడం లేదా భారీగా సడలింపులు ఇచ్చే అంశంపై ఏర్పాటైన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నివేదికలను ప్రభుత్వం సుదీర్ఘంగా పరిశీలిస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో గృహ, వాణిజ్య నిర్మాణాలకు వీలుగా కొత్త జోనింగ్ నిబంధనలను తీసుకురావాలనే ప్రతిపాదనలపై సచివాలయ వర్గాల్లో ముమ్మర చర్చలు సాగుతున్నాయి. చారిత్రాత్మక జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరద మార్గాలకు, పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా బ్యాలెన్స్ పాటించడంపై ఈ వారంలో ఉన్నతాధికారులు కీలక సమీక్షలు నిర్వహించారు. జలాశయాల్లోకి మురుగునీరు చేరకుండా ప్రత్యామ్నాయ డ్రైనేజీ నెట్‌వర్క్ , అత్యాధునిక మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ 1.32 లక్షల ఎకరాల పరిధిలో కేవలం 10 శాతం విస్తీర్ణంలోనే గ్రీన్ బిల్డింగ్స్, లగ్జరీ విల్లా ప్రాజెక్టులకు అనుమతులిచ్చి, మిగిలిన 90 శాతం ల్యాండ్‌ను గ్రీన్ జోన్ లేదా కన్జర్వేషన్ జోన్‌గా ఉంచే వ్యూహంపై అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ సానుకూల పరిణామాలతో పశ్చిమ హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ బెల్ట్‌లో ల్యాండ్ లావాదేవీలు అకస్మాత్తుగా ఊపందుకున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా ఇక్కడి రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు కనిపించినా, జీవో సడలింపుల వార్తలతో ఇన్వెస్టర్లు, పెద్ద పెద్ద డెవలపర్లు మళ్లీ వెంచర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండే వట్టినాగులపల్లి, ఖానాపూర్, జన్వాడ, అజీజ్‌నగర్ వంటి గ్రామాల్లో ఓపెన్ ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్స్ కొనుగోలుకు దేశీయ, ఎన్నారై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. ఒకవైపు జీవో 111పై ప్రభుత్వ నిర్ణయం సానుకూలంగా వస్తున్నప్పటికీ, కొనుగోలుదారులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. నగరంలో చెరువులు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా’ గట్టి నిఘా ఉంచడం, సీసీటీవీల ద్వారా లైవ్ మానిటరింగ్ చేస్తుండటంతో భూముల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉన్న వెంచర్లకే మొగ్గు చూపుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా జీవో సడలింపుల ఉత్తర్వులు జారీ చేస్తే గనుక, ఈ ప్రాంతం హైదరాబాద్‌లోనే అతిపెద్ద ప్రీమియం అండ్ ఎకో-ఫ్రెండ్లీ రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారడం ఖాయమని క్రెడాయ్ ప్రతినిధులు అంచనా వేస్తున్నారు.

# అద్దె వద్దు... సొంతం ముద్దు

హైదరాబాద్, జూన్ 23,

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో గడిచిన కొన్ని నెలలుగా నివాస గృహాల అద్దెలు ఊహించని రీతిలో పెరిగిపోవడం సగటు ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా తర్వాతి పరిణామాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పూర్తిగా ముగిసిపోవడం, గ్లోబల్ కంపెనీలన్నీ ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడంతో పశ్చిమ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్ల కొరత ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకుని ఓనర్లు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణ 2 ఃఊఖ, 3 ఃఊఖ ఫ్లాట్ల అద్దెలు కూడా ఏకంగా నెలకు 40,000 నుండి 60,000 వరకు పలుకుతుండటంతో ఐటీ శ్రేణులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి. ప్రతి నెలా అంత భారీ మొత్తంలో అద్దెలు కట్టి యజమానుల జేబులు నింపే కంటే.. కొద్దిగా డౌన్ పేమెంట్ సర్దుబాటు చేసుకుని, ఆ మొత్తాన్ని బ్యాంకు ఈఎంఖ గా మార్చుకోవడమే ఉత్తమమనే ధోరణి ఐటీ ఉద్యోగుల్లో స్పష్టంగా పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నెలకు 50,000 అద్దె రూపంలో చెల్లిస్తే ఐదేళ్ల తర్వాత మన చేతిలో ఏమీ మిగలదు.. అదే మొత్తాన్ని హోమ్ లోన్ ఈఎంఖగా చెల్లిస్తే దీర్ఘకాలంలో ఒక సొంత ఆస్తి సమకూరుతుంది అనే ఆర్థిక స్పృహ కొత్త తరం టెక్కీల్లో బలంగా కనిపిస్తోంది. ఈ మారిన మైండ్ సెట్ కారణంగా ఐటీ కారిడార్ చుట్టుపక్కల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సరికొత్త లొకేషన్లలో ఫ్లాట్ల విక్రయాలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. తెల్లాపూర్, అమీన్‌పూర్, పటాన్‌చెరు, కొల్లూరు , నార్సింగి, గండిపేట పరిసర ప్రాంతాల్లో బడ్జెట్ అపార్ట్‌మెంట్లతో పాటు లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, సెమి-గ్రేడెడ్ విల్లా ప్రాజెక్టుల వైపు ఐటీ నిపుణులు మొగ్గు చూపుతున్నారు. బ్యాంకులు కూడా ఐటీ ఉద్యోగుల జీతాల ప్రొఫైల్‌ను బట్టి సులభంగానే 80 నుండి 90 శాతం వరకు గృహ రుణాలు మంజూరు చేస్తుండటం ఈ కొనుగోళ్ల జోరుకు మరింత ఊపునిస్తోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైడ్రా యాక్షన్ తదితర పరిణామాల తర్వాత ప్రస్తుతం కేవలం క్లియర్ టైటిల్స్, రేరా అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే డిమాండ్ ఉంటోంది. నివాస గృహాల విలువ ఏటా స్థిరంగా పెరుగుతుండటం, హైదరాబాద్ ఐటీ రంగ భవిష్యత్తుపై నమ్మకం ఉండటంతో.. అద్దె ఇళ్ల ఇబ్బందుల కంటే సొంత ఫ్లాట్ కొనుగోలు వైపే ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే రాబోయే రెండు మూడు త్రైమాసికాల్లో నివాస ఇళ్ల అమ్మకాలు మరిన్ని సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ఎస్సై ప్రశాంత్ రెడ్డి

భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 23:

కోనరావుపేట మండల కేంద్రం మర్రి సమీపంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి తనిఖీలు చేయడంతో పాటు వారికి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రత్యేకంగా



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రాణాలు నడిరోడ్డుపై బలికాకుండా ఉండాలంటే మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమాలలో ఏఎస్ఐ తిరుమల బాబుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై పోలీసు బృందం తనిఖీలు

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 23 (భారత శక్తి): జిల్లా కేంద్రంలోని ఎరువుల దుకాణాలపై డిసిఆర్ బి డిఎస్పి ఈ. కిషోర్ బాబు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, పోలీసు సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి నోట్లు ఎస్సై బి చంద్రశేఖర్ తెలిపారు. ఎరువుల దుకాణాలలో విక్రయించబడుతున్న ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, విక్రయ రికార్డులను ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి, రైతులకు



నాణ్యమైన ఎరువులను మాత్రమే విక్రయించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను అమ్మాలని దుకాణ యజమానులకు వారు సూచించారు.

అదేవిధంగా ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, నకిలీ ఎరువులను విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డీఎస్పీ శ్రీ ఈ. కిషోర్ బాబు మాట్లాడుతూ రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

రైతుల ప్రయోజనాల పరిరక్షణ, ఎరువుల సరఫరాలో పారదర్శకత కోసం ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వారు తెలిపారు.

# రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా : ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 23 (భారత శక్తి):

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా విశిష్ట ఫలితాలు సాధించి, వినూత్న మైన కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి హనుమంత్ కె.జండాగే తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గత 99 రోజుల కాలంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన పురోగతి, శాఖల వారీ విజయాలు, అమలు చేసిన వినూత్న కార్యక్రమాలపై మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి హనుమంతు కే. జండాగే ములుగు జిల్లా కలెక్టర్ వర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశిష్ట ఫలితాలు సాధించిందన్నారు. ప్రజలకు నేరుగా చేరువయ్యే విధంగా ప్రభుత్వ పరిపాలనను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని అభినందించారు.

జిల్లాలో గత 99 రోజులలో చేపట్టిన కార్యక్రమాల అమలును శాఖల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటికే సాధించిన లక్ష్యాలతో పాటు ఇంకా పూర్తికాని అంశాలను గుర్తించి, వాటి పూర్తి కోసం సంబంధిత అధికారులు సమిష్టిగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి



అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ అమలు చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరిందని తెలిపారు.

సమీక్షలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల గ్రామసభలు, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు, విద్యార్థులకు అందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన శిక్షణ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యాల కల్పన, ఆయిల్ పామ్ సాగు కోసం అర్హులైన రైతుల గుర్తింపు, కొత్త విద్యా సంవత్సరానికి పాఠశాలల సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మహాలక్ష్మి, చేయూత, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాల అమలు, జిల్లాలో చేపడుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కూడా సవివరంగా సమీక్షించారు.

సాధించిన విజయాలను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో “ప్రగతి” అంటే అభివృద్ధి, “ప్రణాళిక” అంటే కార్యాచరణ అని పేర్కొంటూ, అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళికాబద్ధమైన పని విధానం అవసరమని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు.

అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశేష ఫలితాలు సాధించిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ తెలిపారు. జిల్లాలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు చేరే విధంగా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందన్నారు.

ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా సేవల అందింపు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలలో జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు.

ఇప్పటికే సాధించిన విజయాలను సమగ్రంగా నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తున్నామని, ఇంకా నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇదే సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ములుగు జిల్లా అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే స్థాయిలో ఉన్నాయని ప్రత్యేక అధికారి వెల్లడించారు.

# అంతర్రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టు రట్టు

## సుమారు పది లక్షల విలువైన నకిలీ విత్తనాల పట్టివేత
## పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆపరేషన్
## నకిలీ విత్తనాలు వాడద్దని రైతులకు సూచించిన అధికారులు

యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 23 (భారత శక్తి ప్రతినిధి):

యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అంతర్రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల ముఠాను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. యాదాద్రి డివిజన్ ఎస్డిపిఓ శ్రీనివాస్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్, అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో తుర్కపల్లి పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తుర్కపల్లి బస్టాండ్ ముందర దొండపాటి మల్లికార్జునరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, అతను గుంటూరు నుండి సిద్ధిపేటకు నిషేధిత బిజి-×× పత్తి విత్తనాలను అక్రమంగా తరలిస్తూ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించామన్నారు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు చిత్తూరు జిల్లాకు చెందిన శంకర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నకిలీ బిజి-×× పత్తి విత్తనాలను కొనుగోలు చేసి, రవాణా చేసి, విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు వెల్లడైందని తెలిపారు. ఈ సందర్భంగా నిందితులను ప్రశ్నించగా తాను రైతులకు అధిక దిగుబడి వస్తుందని, మంచి పంట ఉత్పత్తి కలుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు తీసుకువెళ్తున్నట్లు ఒప్పుకున్నాడని అన్నారు. వారి నుండి సుమారు పది లక్షల విలువైన మొత్తం ఐదు సంచుల్లో ఉన్న “బిల్లా బిజి-×× 999” పేరుతో ఉన్న నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు--70 కిలోలు (2 సంచులు), విడిగా ఉన్న నకిలీ/కల్తీ పత్తి విత్తనాలు--80 కిలోలు (3 సంచులు) మొత్తం 150 కిలోలు కల్తీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న విత్తనాల నిల్వ, రవాణా మరియు విక్రయాలకు సంబంధించి నిందితుడి వద్ద ఎలాంటి చెల్లుబాటయ్యే లైసెన్స్, బిల్లులు, ఇన్వాయిస్‌లు, రవాణా అనుమతులు, స్టాక్ రిజిస్టర్లు లేదా అధికార పత్రాలు లేవన్నారు. ఏ1 దొండపాడి మల్లిఖార్జునరావును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, ఏ2 శంకర్ పరారీలోఉన్నాడని అతడిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిందితులపై తెలంగాణ పత్తి విత్తనాల చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి నిషేధిత మరియు నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల విత్తనాల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు విఫలమవడం మరియు రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చని కాబట్టి ఇలాంటి నకిలీ విత్తనాలు నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండవని, వ్యవసాయ ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. ఇలాంటి విత్తనాల నిరంతర వినియోగం భూసారాన్ని దెబ్బతీయడమే కాకుండా నేల కాలుష్యానికి కూడా దారితీయవచ్చు. రైతులు అదనంగా పురుగుమందులు, ఎరువులు మరియు తిరిగి



విత్తడం కోసం అధిక ఖర్చు చేయాల్సి రావడంతో సాగు వ్యయం పెరుగుతుంది. ఈ విధమైన అక్రమ కార్యకలాపాలు రైతు సమాజానికి మరియు వ్యవసాయ రంగానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి. కావున రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు భారీ ఆర్థిక నష్టాలు కలిగించే నకిలీ విత్తనాల వ్యాపారాన్ని అరికట్టేందుకు పోలీసులి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, నకిలీ విత్తనాల తయారీ, రవాణా మరియు విక్రయాల్లో పాల్గొంటున్న ముఠాలను గుర్తించి నిర్మూలించేందుకు నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే ప్రతి ఒక్కరిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం శంకర్, తుర్కపల్లి ఎస్ఐ మొహమ్మద్ తకియుద్దీన్, తుర్కపల్లి మండల వ్యవసాయ అధికారి కె ఉమ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నూతన సీఐ రంగాకృష్ణను ఘనంగా సన్మానించిన నర్సాపూర్ బీజేపీ నాయకులు

-మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్ర గొల్లమురళి

-మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్

నర్సాపూర్, జూన్ 23,(భారత శక్తి న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రంగాకృష్ణను నర్సాపూర్ బీజేపీ రథసారథులు నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రగుళ్ల మురళి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రమణ రావు,కౌన్సిలర్ శ్రీకాంత్, లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారం,నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. నర్సాపూర్ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖతో కలిసి సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రంగాకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని,ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

## -రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 23 (భారతశక్తి):

రైతుల సంక్షేమాన్ని పెద్దపీట వేస్తూ.. ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండలం జగన్నాథపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మేళాలో ఏర్పాటు చేసిన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, విత్తనాల ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి వాటి ప్రామాణికతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలోని 43 రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. యూరియా బుకింగ్‌ను కూడా యాప్ ద్వారా నిర్వహిస్తున్నామని, రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్, విత్తనమేళాపై రైతులలో అవగాహన కలిగించాలని వ్యవసాయ శాఖ



అధికారులని ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, వ్యవసాయ అవసరాలన్నీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విత్తన మేళా ద్వారా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు, యూరియా బుకింగ్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు కలెక్టర్ చేతులమీదుగా విత్తనాలు, యూరియా అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సోసిటీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస్, తాసిల్దార్ ధారా ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి
## - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 23 (భారత శక్తి): జిల్లాలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తీసుకునే జాగ్రత్తల గురించి గ్రామాలలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు ప్రజలకు ప్రజలకు ప్రజలకు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ నియంత్రించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి రోజువారి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి, ఏ రకమైన వ్యాధులతో బాధపడుతున్న వారు వస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్, మందులు, టీకాల నిల్వల గదులను పరిశీలనచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, ఫార్మసిస్ట్ అనుష ల్యాబ్ టెక్నీషియన్ సందీప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో మొబైల్ ఫోన్లపై ఆంక్షలు
## మెస్, ల్యాబ్, తరగతి గదుల్లో వినియోగానికి నిషేధం.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23:( భారత శక్తి )బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) బాసర (ట్రిపుల్ ఐటీ)లో విద్యార్థుల మొబైల్ ఫోన్ వినియోగంపై అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అంతరాయం కలగకుండా ఉ ండేందుకు మెస్‌లు, ల్యాబ్‌లు, తరగతి గదుల్లో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు.

విద్యార్థులు పాఠాలపై పూర్తి దృష్టి సారించేందుకు, విద్యా వాతావరణాన్ని మరింత మెరుగుపర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే తరగతులు ముగిసిన అనంతరం హాస్టల్ గదుల్లో మొబైల్ ఫోన్లను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.

మొబైల్ ఫోన్లపై పూర్తి నిషేధం విధించినట్లు కొన్ని వర్గాలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఇది వాస్తవానికి విరుద్ధమని సంస్థ అధికారులు పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి సహకరించాలని అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ పరిరక్షణే ఈ చర్య వెనుక ప్రధాన ఉద్దేశమని వివరించారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన తాత్కాలిక ఉద్యోగుల సంఘం ఏర్పాటు
## -అధ్యక్షుడిగా ఏఈఓ రఘు, ప్రధాన కార్యదర్శిగా సూపరింటెండెంట్ వెంకట ప్రసాద్

భారత శక్తి, జూన్ 23 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన ఉ ద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కొరకు దేవస్థానంలో పని చేసే ఉద్యోగులతో తాత్కాలిక ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు తాత్కాలిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఏఈఓ జి రఘు, ప్రధాన కార్యదర్శిగా సూపరింటెండెంట్ వెంకట్ ప్రసాద్, కోశాధికారిగా సూపరింటెండెంట్ డి నరేష్, ఆర్గనైజర్ గా ఉప ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, సీనియర్ అసిస్టెంట్లు రత్నదీప, ఎన్ నగేశ్, రికార్డు అసిస్టెంట్ డి శ్రవణ్, డోలక్ ఎం రామ తిరుపాల్, గోపాలకుడు బండ సత్యనారాయణ, అటెండర్ బి పాండు, హెల్పర్ యాదగిరి, డ్రైవర్ నాగులు ఎన్నికయ్యారు. త్వరలో నిర్వహించబడే



సాధారణ సమావేశంలో శాశ్వత కార్యవర్గం ఎన్నిక చేయబడునని, అప్పటివరకు తాత్కాలిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉన్నచో పరిష్కరించబడునని వారు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత విద్యను అందించాలి
## - ఉపాధ్యాయులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 23 (భారత శక్తి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.

మంగళవారం వెంకటాపురం మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యా బోధన విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన విద్యార్థులు. ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకునేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. లైబ్రరీని సందర్శించి, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా



ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి చొరవతో 15 ఏళ్ల తర్వాత బస్సు సర్వీసు పునరుద్ధరణ
## అబ్బాపూర్‌లో కొత్త బస్సు సర్వీసు ప్రారంభం

జగిత్యాల్,జూన్ 23(భారత శక్తి ప్రతినిధి): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో అబ్బాపూర్‌కు 15 ఏళ్ల తర్వాత ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించబడింది. మంగళవారం అబ్బాపూర్ గ్రామంలో నూతన బస్సు సర్వీసును మంత్రి ప్రారంభించారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బస్సు సౌకర్యాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను, పునరుద్ధరించిన ప్రభుత్వ పాఠశాలను మంత్రి ప్రారంభించారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్థులు కృషి చేయాలని మంత్రి కోరారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యూరియా కొరత లేదు.
## - రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తాం : ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జూన్ 23: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యూరియా పంపిణీకి సంబంధించి కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడిన విషయం నా దృష్టికి వచ్చిందని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నారు. విషయం తెలిసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని పర్యవేక్షించాను. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, నా కార్యాలయ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు.

తాడ్వాయి మండలంలోని ఒక పిఏసిఎస్ ద్వారా యూరియా కొనుగోలు ప్రక్రియలో జరిగిన ఆలస్యం కారణంగా పంపిణీలో అంతరాయం ఏర్పడే పరిస్థితి వచ్చింది. అయితే అధికారులు వెంటనే అప్రమత్తమై అవసరమైన చర్యలు తీసుకుని యూరియా లోడ్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా పరిశీలించాము.

అవసరమైతే ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా పంపిణీ చేసే అవకాశాలను కూడా పరిశీలించాము. అయితే ఆ విధానంలో అదనపు రవాణా, లేబర్ ఖర్చులు రైతులపై భారం పడే అవకాశం ఉండటంతో రైతులకు అదనపు వ్యయం లేకుండా పరిష్కారం చూపేందుకు కృషి చేశాము. దీంతో పిఏసిఎస్ పరిధిలో ఇలాంటి సమస్య తలెత్తినప్పుడు కూడా వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించారు.

భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా పిఏసిఎస్ పరిధిలోని గోదాముల ద్వారా యూరియా సరఫరాను మరింత సులభతరం చేసే అంశంపై కూడా అధికారులతో చర్చలు జరుగుతున్నాయి. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

దేశవ్యాప్తంగా యూరియా సరఫరాపై ఒత్తిడి ఉన్నప్పటికీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియా అందించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉంది. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవసరమైన మేర యూరియాను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ నిరంతరం కృషి చేస్తున్నాయి.

ఈరోజు నేను గర్వంగా చెప్పగలను. వ్యవసాయ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం కామారెడ్డి జిల్లాలో రైతులకు యూరియా సరఫరాలో గాంధారి మండలం మొదటి స్థానంలో ఉండగా, సదాశివనగర్ మండలం నాలుగో స్థానంలో ఉంది. ఈ రెండు మండలాలు కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఉండటం రైతులకు ఎరువులు అందించడంలో మేము ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో చెప్పడానికి నిదర్శనం.

యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌పై కొందరు అనవసర అపోహలు సృష్టిస్తున్నారు. రైతులకు నేరుగా, పారదర్శకంగా యూరియా అందించడమే ఈ యాప్ ముఖ్య ఉ ద్దేశ్యం. రైతు పేరుతో బుకింగ్ అయితే రైతుకే యూరియా అందే విధంగా వ్యవస్థను రూపొందించారు. దీనివల్ల అక్రమ మళ్లింపులు, మధ్యవర్తుల జోక్యం, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట పడుతోంది.



కొత్త సాంకేతిక విధానాలకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. ఒకప్పుడు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ సేవలు కూడా కొత్తగానే అనిపించాయి. నేడు ప్రతి ఒక్కరూ వాటిని వినియోగిస్తున్నారు. అదే విధంగా రైతులు కూడా ఈ వ్యవస్థకు అలవాటు పడతారు. యాప్‌లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోంది. రైతులకు మరింత సౌకర్యంగా సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు కూడా చేపడుతోంది.

రైతుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా పరిష్కార దృక్పథంతో చూడాలని నేను ప్రతి ఒక్కరిని కోరుతున్నాను. రైతులకు సేవ చేయాల్సిన బాధ్యత అందరిదీ. రైతులను ఆందోళనకు గురిచేసే ప్రచారాల కంటే సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు జరగాలి.

నేను ఎప్పుడూ రైతు పక్షానే నిలబడ్డాను. తాడ్వాయి మండలంలో రెండోసారి మొక్కజొన్న కొనుగోలు జరిగేలా కృషి చేశాను. జొన్నల కొనుగోలు కేంద్రాల కోసం పోరాడాను. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేందుకు రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాను. ఎల్లారెడ్డి రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి పైలట్ ప్రాజెక్టును తీసుకువచ్చి రీ-సర్వే జరిగేలా కృషి చేశాను. అసెంబ్లీలో కూడా అనేకసార్లు ఎల్లారెడ్డి రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాను.

"రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" అనే నమ్మకంతోనే నేను పనిచేస్తున్నాను. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక్క రైతు కూడా యూరియా కోసం ఇబ్బంది పడకుండా చూడటం నా బాధ్యత. రైతులకు అవసరమైన యూరియా అందే వరకు నేను వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తాను. అందరికి యూరియా తప్పకుండా అందుతుందని తెలుపుతున్నానని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.

# సన్న రకాల సాగుతోనే అధిక లాభాలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్


జగిత్యాల, జూన్ 23 (భారత్ శక్తి):

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల విత్తనాలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. గత యాసంగిలో రికార్డు స్థాయిలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ రైతులు అధికంగా యూరియా వినియోగించవద్దని, సన్న రకాల వడ్ల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఈ నెల 23 నుంచి



31 వరకు రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి మంత్రి అడ్లూరి
## ధర్మపురి నియోజకవర్గంలో 11 కొత్త ఆర్టీసీ రూట్లు





జగిత్యాల, జూన్ 23 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి నుంచి నిర్మల్, కరీంనగర్‌కు కొత్త బస్సు సర్వీసులను మంగళవారం ధర్మపురి బస్టాండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మల్ ధర్మపురి మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రాయపట్నం, వెల్గటూర్, ధర్మారం, చొప్పదండి మీదుగా కరీంనగర్‌కు కొత్త బస్సు సర్వీస్ ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సహకారంతో ధర్మపురి నియోజకవర్గంలో కొత్తగా 11 రూట్లలో బస్సు సర్వీసులకు అనుమతులు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించి సంస్థ ఆదాయం పెంచేందుకు సహకరించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ మాట్లాడుతూ కొత్తగా, ప్రారంభించిన సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, నాయకులు వేముల రాజుతో పాటు ధర్మపురి మున్సిపాల్ కౌన్సిలర్లు, జగిత్యాల డిపో మేనేజర్ రమేష్, నిర్మల్ డిపో మేనేజర్ పండరి, ఆర్టీసీ జగిత్యాల సీఐ శ్రీనివాస్, ఎఫ్ ఎం నిర్మల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy